

విశాఖపట్నం
అనకాపల్లి
అల్లూరి సీతారామరాజు
26
వార్త
బుధవారం 10 ఆగస్టు 2022


## టీటీడీ చైర్మన్ వై.వి.సుబ్బారెడ్డిని కలిసిన

# గాజువాక ఎమ్మెల్యే, వైసీపీ శ్రేణులు



అల్లిపురం, ఆగస్టు 9, ప్రభాతవార్త

విశాఖ, అనకాపల్లి, అల్లూరి జిల్లాల సమన్వయకర్త, టీటీడీ చైర్మన్ వై.వి.సుబ్బారెడ్డి విశాఖ వచ్చిన నేపథ్యంలో గాజువాక శాసనసభ్యులు తిప్పల నాగిరెడ్డి, వైసీపీ గాజువాక నియోజకవర్గం ఇంచార్జి తిప్పల దేవన్‌రెడ్డి, విశాఖ విమానాశ్రయంలో మంగళవారం సుబ్బారెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం ఆయనను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు, విద్యార్థి విభాగం నేత జీలకర్ర నాగేంద్ర తదితరులు కలిసి సుబ్బారెడ్డికి ఘన స్వాగతం పలికారు.

## స్వయం ప్రకాశంలేని

# నాయకుడు చంద్రబాబు



పాత మిత్రపక్షం నేతను ప్రధాని పలకరిస్తే వైఎస్సార్‌సీపీకి దిగులెందుకు, టీడీపీకే 'పండుగ'

-వైఎస్సార్‌సీపీ పార్లమెంటరీ నేత విజయసాయిరెడ్డి

విశాఖపట్నం, ఆగస్టు 9, ప్రభాతవార్త

ప్రతిపక్ష నేత చంద్రబాబునాయుడు ప్రజల్లో స్వయం ప్రకాశం లేని నాయకుడని వైఎస్సార్‌సీపీ పార్లమెంటరీ నాయకుడు, రాజ్యసభ సభ్యులు విజయసాయిరెడ్డి అన్నారు. 1994లో వెన్నుపోటుతో అధికారం లాక్కుని, 1999లో కార్గిల్ యుద్ధం వల్ల, 2014లో మోడీ గాలిలో అధికారంలోకి రావటం తప్పితే సొంతంగా ఒక్కసారి కూడా గెలిచింది లేదని ఆయన వివరించారు. మంగళవారం ఆయన సోషల్ మీడియా వేదికగా పలు అంశాలపై స్పందించారు. నీతీ ఆయోగ్ సమావేశం మిగతా 11లో

## నాణ్యమైన విద్య మెరుగైన వైద్యం

# అందించడమే లక్ష్యం

గిరిజన హక్కులు చట్టాలు పరిరక్షణ -పథకాలు అమలులో ఏపీ అగ్రస్థానం -మహిళా సాధికారతకు పెద్దపీట -ఘనంగా ప్రపంచ ఆదివాసీ దినోత్సవం -ఉప ముఖ్యమంత్రి గిరిజన సంక్షేమశాఖ మంత్రి పీడిక రాజన్నదొర





11లో

# నేడు 'గ్రేటర్' కౌన్సిల్

ప్రధాన అజెండాలో ఆరు, సప్లమెంటరీలో మరో ఆరు అంశాలు ఘన వ్యర్థ సేకరణ కింద గృహాల నుంచి యూజర్ ఛార్జీల తగ్గింపు -ఎయిడెడ్ పాఠశాల ఉపాధ్యాయుల విలీనంతో పాటు పలు అంశాలపై చర్చ



విశాఖపట్నం, ఆగస్టు 9, ప్రభాతవార్త

జీవీఎంసీ సర్వసభ్య(కౌన్సిల్) సమావేశం బుధవారం నిర్వహించేందుకు యంత్రాంగం ఏర్పాట్లు పూర్తిచేసింది. మేయర్ గొలగాని మిగతా 11లో

## తాళాలు వేసిన

# ఇల్లులే టార్గెట్



-అర్ధరాత్రి అందరూ నిద్రిస్తుండగా పక్కాగా దొంగతనం
-చెడు వ్యసనాలు, జల్సాలకై నేరాల బాట
-గతంలో ఎంవిపి పిఎస్ పరిధిలో 11 నేరాలు
-తాజాగా మంగాపురం కాలనీలో భారీ దొంగతనం
-ఇద్దరు అరెస్ట్.... చోరీ సొత్తు స్వాధీనం



6లో

# డయల్ 100కు ఫోన్.....!

-ఆత్మహత్య చేసుకోబోయే వ్యక్తిని రక్షించిన పోలీసులు
-టూటౌన్ ఏఎస్సై అప్పారావును ప్రశంసించిన సీపీ





6లో

# అమ్మో పులి...!

బిక్కుబిక్కుమంటున్న చౌడివాడ ప్రజలు -పులి సంచారానికి ఆవు బలి



(విశాఖపట్నం, ప్రభాతవార్త)

రిజర్వు ఫారెస్ట్ ఆనుకొని ఉన్న గ్రామాల ప్రజలకు, ఫారెస్ట్ అధికారులకు కంటి మీద కునుకు లేకుండా చేస్తున్న పెద్ద పులి మూడు మండలాలకు మధ్యలో ఉన్న రిజర్వ్ ఫారెస్ట్ నల్లకొండ ప్రాంతంలో తిష్టవేసి మూగజీవాలను చంపి తింటూ ప్రజలకు అధికారులను ముచ్చెమటలు పెట్టిస్తోంది. సబ్బ వరం ప్రాంతంలో ఉందంటూ ప్రచారం సాగడంతో ఊపిరి పీల్చుకున్న కోటపాడు ప్రజలు మంగళవారం రాత్రి రిజర్వు ఫారెస్ట్ ఆనుకొని వున్న నల్లగొండ ప్రాంతంలో ఏదిరి అప్పల నరసమ్మకు చెందిన చూలే ఆవుని చంపి తినేసి దాని కళేబరాన్ని మాత్రమే మిగిల్చింది. భర్త చనిపోయి పాడినే జీవనాధారంగా నమ్ముకొని జీవిస్తున్న అప్పల నరస లబోదిబోమంటూ గ్రామంలోకి వచ్చి సర్పంచ్ దాడి ఎరుకనాయుడుకు, ప్రజలకు, పెద్దలకు తెలియజేసింది. వెంటనే దొరికిన సర్పంచ్ ఫారెస్ట్ అధికారులకు సమాచారం అవ్వడంతో పులి అన్వేషణలో ఉన్న అధికారులు హుటాహుటిన మిగతా 11లో

# త్యాగానికి ప్రతీక మొహర్రం



జగదాంబ, ఆగస్టు 9,ప్రభాతవార్త

నగరంలోని ముస్లిం సోదరులు మొహర్రంను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలు మసీదుల వద్ద భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా పీర్లను ప్రతిష్ఠించారు. ఈ సందర్భంగా మతపెద్దలు మాట్లాడుతూ మొహర్రం సందర్భంగా హజ్రత్ ఇమామ్‌హుస్సేన్, ఇమామ్‌హసన్ చేసిన త్యాగాలను వివరించారు. ఈ సందర్భంగా ప్రత్యేక ప్రార్థనలను నిర్వహించారు.

# గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నివేదిక

## భీమిలి నియోజకవర్గం 8వ వార్డు -వివేకానందానగర్ సచివాలయం 1086084





అల్లిపురం, ఆగస్టు 9, ప్రభాతవార్త

గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నివేదకను భీమిలి నియోజకవర్గం 8వ వార్డులో వివేకానందానగర్-1 సచివాలయం కోడ్ 1086084గా తెలిపారు. జూలై 17వ తేదీ నుంచి ఆగస్టు 9వ తేదీ వరకు జరిగిన గడపగడపకు మన ప్రభుత్వ కార్యక్రమాన్ని నివేదికను వెల్లడించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా మాజీ మంత్రి, భీమిలి నియోజవకవర్గం శాసనసభ్యులు ముత్తంశెట్టి శ్రీనివాసరావు పాల్గొన్నారు. ఈ నేపథ్యంలో ఆయన మాట్లాడుతూ ఏ ప్రాంతానికి వెళ్లిన ప్రజలు తమ మద్దతు తెలుపుతున్నారని హర్షం వ్యక్తం చేశారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ప్రతీ లబ్ధిదారుడుకి చేరేవిధంగా కృషి చేస్తున్నారని అన్నారు. రెండవ రోజు పర్యటించిన మిగతా 11లో

# కార్తికేయ-2 ఓ అద్భుతమైన చిత్రం

ఈనెల 13న చిత్రం విడుదల
-శరత్ థియేటర్‌లో ట్రైలర్ విడుదల : హీరో నిఖిల్



11లో

## ఆంజనేయస్వామికి పంచామృత అభిషేకం



**పి.ఎం.పాలెం, ఆగస్టు 9 ప్రభాతవార్త**

మధురవాడ చంద్రంపాలెం జాతర గట్టు శ్రీ దుర్గాలమ్మ అమ్మ వారి ఆలయంలో ప్రాంగణంలో క్షేత్ర పాలకుడిగా ఉన్న శ్రీ పంచముఖ ఆంజనేయస్వామి ఆలయంలో మంగళవారం సందర్భంగా పంచముఖ ఆంజనేయస్వామి వారికి పంచామృత సుగంధ ద్రవ్యాలు సహిత అభిషేకం జరిపించడం జరిగింది. అనంతరం అలంకరణ, సింధూరార్చన నాగవల్లీ ధళార్చన మొదలగు పూజా కార్యక్రమాలు ఆలయ అర్చకులు పట్నాల సుబ్బారావు శర్మ, పట్నాల హరి ప్రసాద్ శర్మ, హరి స్వామి తదితరులు జరిపించారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు, ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు పిళ్లా సూరిబాబు, సెక్రటరీ నాగోతి తాతారావు, సభ్యులు పిళ్లా వెంకట రమణ, గూడేల రాజు, ఎస్.ఆర్.బాబు తదితరులు పాల్గొన్నారు.

## త్యాగానికి, ధర్మపోరాటానికి ప్రతీక మొహర్రం

**మాధవధార, ఆగస్టు 9 ప్రభాతవార్త**



త్యాగానికి, ధర్మపోరాటానికి ప్రతీకగా నిలిచే మొహర్రంను ముస్లిం సోదరులు మంగళవారం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. జీవీఎంసీ 53వ వార్డు పరిధి మస్జీద్ అల్ ఖాదిర్, మస్జీద్ అల్ అల్ ఫతా మసీదులో ముస్లింలు ప్రత్యేక ప్రార్ధనలు చేశారు. సాయంత్రం మస్జీద్ ఆవరణలో ప్రత్యేకంగా తయారు చేసిన పానియాన్ని స్థానిక ముస్లిములకు అందజేశారు. అనంతరం మౌలానా మొహర్రం విశిష్టతను తెలిపారు. నాడు ప్రతీ యుగంలోను మహా పురుషులు జన్మించారన్నారు. అరబ్ నేలపై అధర్మాన్ని రూపుమాపడానికి మహ మ్మద్ ప్రవక్త మనుముడైన హజరత్ ఇమామ్ హుసేన్ చేసిన త్యాగానికి గుర్తుగా మొహర్రంను ఆచరి స్తామన్నారు. ఈ కార్యక్రమంలో మతపెద్దలు పెద్ద సంఖ్యలో ముస్లిం సోదరులు పాల్గొన్నారు.

## గిరిజన ఉద్యోగుల ఆధ్వర్యంలో ఆదివాసీ దినోత్సవం



**ముంచంగిపుట్టు, ఆగస్టు 9 ప్రభాతవార్త**

ముంచంగిపుట్టు మండలంలో గిరిజన ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో మండల కేంద్రంలో ఆదివాసీ దినోత్సవం జరిగింది. ఈ కార్యక్రమంలో గిరిజన ఉద్యోగులు ఉపాధ్యాయులు, రాజకీయ నాయకులు, ప్రజా సంఘాలు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో గిరిజన ఉద్యోగ సంఘం అధ్యక్ష ప్రధాన కార్యదర్శి సీసాకృష్ణారావు ఎస్. మాలయ్య ఆధ్వర్యంలో జరిగింది. జిల్లా బాధ్యులు ముఖి రామకృష్ణ మాట్లాడుతూ గిరిజన హక్కులు, చట్టాలు గిరిజనులు కోల్పోతున్న చట్టాలు, హక్కుల్లో భాగంగా జీఓ నెం.1/70 చట్టం పటిష్టంగా అమలు చేయాలన్నారు. ముఖ్యమంత్రి కార్యాలయం నుంచి వెలువడిన గిరిజనేతరులకు అనుకూలమైన సెంటున్నర భూమి మెమోను రాజ్యాంగ విరుద్ధమని దాన్ని వెనుకకు తీసుకోవాలని లేని యెడల దశల వారీగా ఉద్యమాలు చేపడతామని తెలియజేశారు. వైసీపీ నాయకులు, పి.మల్లికార్జున్‌రావు, సర్పంచ్ ఎస్.సుభాష్ వైస్ ఎంపీపీ సత్యనారాయణ, సీనియర్ ఉపాధ్యాయులు రాంప్రసాద్ పడాల్, జిల్లా కార్యదర్శి బి.బాబూరావు, బాలరాజు, రాజుపడాల్, చంద్రశేఖర్, కొండపడాల్ చినగున్ని పడాల్, కామేష్ శ్యామ్ కేషన్ పాల్గొన్నారు.

## గిరిజనుల ఆత్మగౌరవం కాపాడిన సీఎం జగన్‌మోహన్ రెడ్డి

**ప్రపంచ ఆదివాసీ దినోత్సవ వేడుకల్లో జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ జల్లిపల్లి సుభద్ర**





**పాడేరు/ ముంచంగిపుట్టు, ఆగస్టు 9 ప్రభాతవార్త**

గిరిజనుల ఆత్మగౌరవాన్ని కాపాడిన ఏకైక ముఖ్యమంత్రివర్యులు వైఎస్ జగన్‌మోహన్ రెడ్డిని జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ జల్లిపల్లి సుభద్ర అన్నారు. అల్లూరి సీతారామరాజు జిల్లా కేంద్రం పాడేరులో మంగళవారం ప్రపంచ ఆదివాసీ దినోత్సవ వేడుకలు వైభవంగా జరిగాయి. ఈ వేడుకల్లో పాల్గొన్న జల్లిపల్లి సుభద్ర మాట్లాడుతూ గాంధీజీ కలలు కన్న గ్రామ స్వరాజ్యం దిశగా అడుగువేస్తున్న ముఖ్యమంత్రికి అభినందనలు తెలియజేస్తున్నాని చెప్పారు. ఎందుకంటే పరిపాలనా సౌలభ్యం కోసమనండి... దానికి మరో పేరు పెట్టండి.. కానీ ఇది ఆదివాసీయులందరూ జీవించే ప్రాంతానికి అంటే అరకు, పాడేరు, రంపచోడవరం నియోజకవర్గాలను కలుపుకొని అల్లూరి సీతారామరాజు జిల్లాగా నామకరణం చేయడం ఎంతో సంతోషమనిపించిందని ఆమె పేర్కొన్నారు. ఇది ఆదివాసీయులకు ఇచ్చిన ఆత్మ గౌరవం అని ఆమె చెప్పారు. ఇప్పటి వరకూ ఏ అవసరమైనా విశాఖపట్నం పోయేవాళ్లమని అక్కడ ఆదివాసీయుల సంఖ్య పరంగా తక్కువ మందని మా కట్టుబాట్లు, వేషధారణ విభిన్నమని అక్కడ మేము ఎన్నో అవమానాలు ఎదుర్కొన్న సందర్భాలు ఉన్నాయని ఇలాంటి తరుణంలో ఎవరిమీ అడగకుండానే ప్రత్యేక జిల్లాను ప్రకటించి గిరిజనుల ఆత్మగౌరవాన్ని కాపాడిన ముఖ్యమంత్రికి ధన్యవాదాలని జల్లిపల్లి సుభద్ర పేర్కొన్నారు. జన జీవనానికి దూరంగా ఎక్కడో అడవుల్లో కొత్త సంప్రదాయాలు, కట్టుబాట్లతో జీవించే ఆదివాసీలు వారి హక్కులను కాపాడుకోవడం వారు జీవించే అటవీ ప్రాంతాల పరిరక్షణే ప్రాథమిక, ప్రధాన లక్ష్యంగా ప్రపంచ ఆదివాసీ దినోత్సవాన్ని జరుపుకుంటున్నామని జల్లిపల్లి సుభద్ర తెలిపారు. నిజంగానే నేడు శుభదినమని, ప్రపంచ వ్యాప్తంగా గిరిజనుల హక్కులను కాపాడడం కోసం అక్కడ ఆదివాసీలంతా పోరాటాలు చేస్తున్నారని, కానీ ఆంధ్రప్రదేశ్‌లో మాత్రం ఆదివాసీయుల పక్షాన్న నిలబడి ఓ అన్నగా, తమ్ముడిగా, మామయ్యగా, మనవడిగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి హక్కుల రక్షకుడిలా కాపాడుతున్నారని సుభద్ర పేర్కొన్నారు. ఒక్క వైఎస్ రాజశేఖరరెడ్డిముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు తప్ప గత ప్రభుత్వాలన్నీ కూడా గిరిజనులకు ద్రోహం చేస్తూనే వచ్చాయని ఎంతసేపూ ఇక్కడ అడవులను ఎవరు తవ్వేస్తారో, అప్పుడు ఎక్కడికిపోవాలో అన్న ఆందోళనే ఇప్పటి వరకూ గిరిజనుల్లో ఉండేదని, ఇక్కడ సంపదను బడా కంపెనీలకు దోచిపెట్ట డానికి గత ప్రభుత్వాలు చూశాయా? లేదా? అని ఆమె ప్రశ్నించారు. వేల, లక్షల కోట్ల సంపద కలిగిన బాక్సైట్‌ను తవ్వుకొని పోవాలని గత ప్రభుత్వాలు ఎన్నో కుతంత్రాలు పన్నాయని, బాక్సైట్ తవ్వకాలు వద్దని గిరిజనులంతా ఎన్ని ఉద్యమాలు చేశారో అందరికీ తెలుసని లిజల్లిపల్లి సుభద్ర అన్నారు. బాక్సైట్ తవ్వి తీరాల్సిందేనని గత ప్రభుత్వాలు అంటూనే ఉన్నా కానీ తొలిసారిగా చింతపల్లిలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ప్రతిపక్షంలో ఉన్నప్పుడు వైసీపీ ప్రభుత్వం వస్తే బాక్సైట్‌ను రద్దు చేసి తీరుతామని చెప్పిన విషయాన్ని ఆమె గుర్తు చేశారు. నాడు ఏదైతే మాటచ్చారో నేడు అంటే జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వం స్థాపించిన వెంటనే బాక్సైట్ తవ్వకాల జీవో 97ను రద్దు చేశారని ఇది నిజమైన గిరిజన పక్షాన్న నిలబడం అని ఆమె చెప్పారు. నిజంగానే ఆయన ఏదైనా చెబితే చేస్తారని, చేస్తేనే చెబుతారని, అందుకే నేడు జగన్‌మోహన్ రెడ్డి అందరి గుండెల్లో అభిమాన నేతగా మారి పోయారని ఆమె అన్నారు. ఆంధ్రప్రదేశ్ చరిత్రలోనే పిల్లలు దగ్గర నుంచి అవ్వతాతలు వరకూ అందరికీ తెలి సిన ముఖ్యమంత్రి ఎవరైనా ఉన్నారా? అని అడిగితే కేవలం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పేరే చెబుతారని జల్లిపల్లి సుభద్ర అన్నారు. ఇక ఆదివాసీయుల విషయంలోనూ, వారి సంక్షేమ పట్ల, వారి హక్కుల పరిరక్షణ పట్ల ముఖ్యమంత్రివర్యులు చాలా నిబద్ధతతో వ్యవహరిస్తున్నారని జల్లిపల్లి సుభద్ర స్పష్టం చేశారు. ఇప్పటి వరకూ మనం దున్నుకునే భూమి పండితే పండినట్టు.. లేకపోతే లేదు... కానీ దాని మీద ఏదైనా రుణం కావాలంటే ఇచ్చేవారు కాదని, రైతు భరోసా వచ్చేది కాదని ఎందుకంటే ఆ భూమికి ఎటువంటి పత్రాలూ లేవని అటువంటి సాగు పోడుభూమికి నేడు సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి పట్టాలందించే కార్యక్రమం చేపట్టి గిరిజన పక్షాన్ని నిలిచారని ఆమె పునరుద్ఘాటించారు.

## ఆర్డీవోను కలిసిన మున్సిపాలిటీ చైర్మన్లు

**నర్సీపట్నం, ఆగస్టు 9 ప్రభాతవార్త**



నర్సీపట్నం మున్సిపాలిటీ చైర్మన్లు స్థానిక నాయకులు మంగళవారం నర్సీపట్నం ఆర్డీఓగా నూతనంగా భాద్యతలు చేపట్టిన భవాని శంకర్‌ను మర్యాదపూర్వ కంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈకార్యక్రమంలో నర్సీపట్నం మున్సిపల్ చైంపర్సన్ గుడబండి ఆదిలక్ష్మి, వైస్‌చైర్మన్ గొలుసు నరసింహమూర్తి, తమనారా అప్పలనాయుడు నూకంబిక గుడి చైర్మన్ ధనిమ రెడ్డి నాగు, కోఆప్షన్ సభ్యులు స్వామి, స్టేట్ కుమ్మర సంఘం డైరెక్టర్ అర్జున్, వైఎస్‌ఆర్సిపి సీనియర్ నాయకులు నాగేశ్వరరావు (జీఎన్‌ఆర్), కర్రి గోవిందు, బేతిరెడ్డి విజయ్ తదితరులు పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు.

## ఆదివాసుల అభివృద్ధికి కృషి చేయాలి: మాజీ మంత్రి కిడారి

**అనంతగిరి, ఆగస్టు 9 ప్రభాతవార్త**



ఆదివాసుల అభివృద్ధికి పార్టీలకు అతీతంగా కృషి చేయాలని అప్పుడే నిజమైన ఆదివాసీ దినోత్సవమని మాజీ మంత్రి కిడారి శ్రావణ్ కుమార్ అన్నారు. కొండిభ పంచాయితీ తోకవలస పివిటిజి గిరిజన గ్రామంలో ఏర్పాటు చేసిన ప్రపంచ ఆదివాసీ దినోత్సవంలో పాల్గొని మాట్లాడుతూ ఆదివాసుల జీవన విధానం మార్పు చెందాలంటే ప్రతి ఒక్క గిరిజన నాయకుడు చిత్తశుద్ధితో పార్టీలకు అతీతంగాపని చెయ్యాలన్నారు. ఇప్పటికీ ఎన్నో గిరిజన ప్రాంతాలు అభివృద్ధికి నోచుకోక అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారన్నారు. ఆదివాసుల హక్కులు చట్టాలు పూర్తిస్థాయిలో అమలు కావాలంటే ఉద్యమలతోనే సాధ్యమన్నారు. ప్రతి ఒక్కరు గిరిజన హక్కులు చట్టాల అమలుకై ఉద్యమించాలన్నారు. మాజీ ఎస్సీ, ఎస్టీ కమిషన్ సభ్యులు సివేరి అబ్రహం టీడీపీ రాష్ట్ర ప్రధానకార్యదర్శి బొర్రా నాగరాజు వంతల నాగేశ్వరరావు మాజీ జడ్పీటీసీ అప్పారావు బుజ్జిబాబు ఆనంద్ జోగులు ధోన్ను దయానిధి నిర్మల నరేంద్ర లక్ష్మణరావు సుందర రావు కళావతి ద్రౌపతి తులసిరావు సాగర సుబ్బారావు సర్పంచులు పంచడి పున్నమ్మ బాకురు వెంకట రమణరాజు పాంగి పాండురంగస్వామి సత్యనారాయణ ఆదివాసులు పాల్గొన్నారు.

## జీకేవీధిలో ఘనంగా ఆదివాసి దినోత్సవం

**గూడెంకొత్తవీధి (నర్సీపట్నం) ఆగస్టు 9ప్రభాతవార్త**



గూడెంకొత్తవీధి మండల కేంద్రంలో ప్రపంచ ఆదివాసి దినోత్సవ వేడుకలు డప్పు వాయిద్యాలతో సంప్రదాయ నృత్యాలతో అత్యంత అంగరంగ వైభవంగా జరిగాయి. జీకేవీధి సర్కిల్ ఇన్‌స్పెక్టర్ అశోక్ కుమార్ జెండా ఎగరవేసి కార్యక్రమాన్ని ప్రారంభించగా అఖిల భారత ఆదివాసీ ఉద్యోగుల సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు నెహ్రూ మడివి ముఖ్య అతిధిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రపంచంలో ఉన్న అనేకరకాల పద్ధతులు మొదట ఆదివాసులుగా మనం మొదలు పెట్టినవే అని, ప్రస్తుతం అనేకరకాల పేర్లతో ఆ పద్ధతులను వాడుతున్నారని అన్నారు. మొదట దుక్కి దున్నీ పంట పండించి ఆహారం తయారు చేసి నేడు ప్రపంచానికే తిండి తయారు చేసుకోవడం నేర్పిన ఘనత ఆదివాసులకే దక్కుతుందని కొనియాడారు. ఆదివాసిల చట్టాలను కాలరాస్తే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు తగిన బుద్ధి చెప్పక తప్పదని హెచ్చరిస్తూ ముగించారు. జీకేవీధి సర్కిల్ ఇన్‌స్పెక్టర్ అశోక్ కుమార్ మాట్లాడుతూ ఆదివాసిలు కల్మషం లేనివారని, గత 15సంత్సరాల నుండి ఆదివాసిలతో మంచి సంబంధాలు ఉన్నాయని, కష్టపడి జీవించే తత్వం ఆదివాసీలకే ఉంటుందని, నేడు ఆదివాసిల మధ్య ఉంటూ ఇలా ప్రపంచ ఆదివాసీ దినోత్సవం కార్యక్రమంలో పాల్గొనడం చాలా ఆనందంగా ఉందన్నారు. ఆదివాసి ముఖ్య నేతలు మొట్టడం రాజుబాబు, రామారావు దొర, మండల గిరిజన ఉద్యోగుల సంఘం కార్యదర్శి కొర్ర మల్లేశ్వర రావు, గిరిజన ఉద్యోగులు, స్థానిక నాయకులు ప్రజలు పాల్గొన్నారు.

## సిఐ సేవలు మరువలేనివి : తుషార్

**చింతపల్లి (నర్సీపట్నము)ఆగస్టు 9 ప్రభాతవార్త**



ఈ ప్రాంతానికి సిఐ శ్రీనివాస్ అందించిన సేవలు ఈ ప్రాంతీయులు ఎన్నటికీ మరువలేరని స్థానిక సబ్ డివిజనల్ పోలీస్ అధికారి తుషార్ డూడి అన్నారు. గత రెండేళ్లుగా ఇక్కడ సిఐగా పనిచేసిన శ్రీనివాస్‌కు ఇటీవల అనకాపల్లి బదిలీ చేస్తూ పోలీస్ ఉన్నతాధికారులు ఉత్తర్వులు జారీచేశారు. ఈ నేపధ్యంలో మంగళవారం ఆయనను పలువురు దుశ్శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వివిధ ఎన్నికల సమయంలో మావోయిస్టు ప్రభావిత మారుమూల గిరిజన గ్రామాల్లో శ్రీనివాస్ సమర్థవంతంగా విధులు నిర్వహించారన్నారు. గంజాయి రవాణా నియంత్రణ, చట్ట వ్యతిరేకమైన పనులకు పాల్పడే వారికి కౌన్సిలింగ్ నిర్వహించడంలో ఆయన సఫలీకృతుడయ్యాడని కొనియాడారు. నలుగురినీ కలుపుకుపోయి, నలుగురిలో కలిసిపోయే మనస్తత్వం కలిగిన ఆయన బదిలీ బాధాకరమైనప్పటికీ విధి నిర్వహణలో ఇవి సర్వసాధారణమన్నారు. ఈ కార్యక్రమంలో జికె వీధి సిఐ అశోక్ కుమార్, స్థానిక ఎస్ఐ మహమ్మద్ షరీఫ్ ఆలీ, సిబ్బంది, వర్తక సంఘం నాయకులు పెడిరెడ్ల భేతాళుడు, ఉప్పల్ బంగారయ్య శెట్టి(రమేష్), తాటిపాకల రమేష్, మళ్ల నాగు తదితరులు పాల్గొన్నారు.

## 26న లక్ష పసుపు కొమ్ముల అర్చన

**నర్సీపట్నం, ఆగస్టు 9 ప్రభాతవార్త**

శ్రావణ మాసం సందర్భంగా శ్రీశ్రీశ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయంలో వేంచేసి ఉన్న వాసవీ కన్యకాపరమేశ్వరి అమ్మవారికి నర్సీపట్నం, పరిసర ప్రాంతాలలో ఐదవ శుక్రవారం 26న మొదటి సారిగా నిర్వహిస్తున్న లక్ష పసుపు కొమ్ములు అర్చన నిర్వహించడం జరుగుతుందని ఈ అర్చనలో అందరూ భాగస్వాములు కావాలని కోరుచున్నామని అర్చన అనంతరం పసుపు కొమ్ములను అమ్మవారి ప్రసాదంగా స్వీకరించి అమ్మవారి ఆశీస్సులు పొంద వలసినదిగా కోరుచున్నామని ఆయుష్మాన్ వాసవి క్లబ్, నర్సీపట్నం సభ్యులు తెలిపారు.

## ఆజాద్‌కా అమృత్ మహోత్సవ్ ర్యాలీలో ఎమ్మెల్యే గొల్లబాబూరావు

**నక్కపల్లి, ఆగస్టు 9 ప్రభాతవార్త**




ఆజాద్‌కా అమృత్ మహోత్సవ్ హర్ ఘర్ తిరంగా ర్యాలీలో పాయకరావుపేట శాసనసభ్యులు, ఎస్సీ, ఎస్టీ అసెంబ్లీ వెల్ఫేర్ కమిటీ చైర్మన్ గొల్ల బాబూరావు పాల్గొన్నారు. మంగళవారం మండంలోని జానకయ్యపేట గ్రామానికి వచ్చిన ఎమ్మెల్యే గొల్ల బాబూరావు ఎండివో దెందుకూరి సీతారామరాజు ఆధ్వర్యంలో సచివాలయ సిబ్బంది నిర్వహించిన ఈ ర్యాలీలో పాల్గొని విద్యార్థులు, గ్రామస్తులతో నడిచారు. ప్రతీ ఒక్కరం 75 సం.లు స్వాతంత్ర్యం వచ్చి పూర్తవుతున్న సందర్భంగా ఆ ఫలాలు గుర్తుకు తెచ్చుకుని ప్రతీ ఒక్క ఇంటిపై జాతీయ జెండాను ఆవిష్కరించి భారతీయతను చాటాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంఇవో డివి ప్రసాదు, హెచ్‌ఎం కృష్ణ మోహన్, ఎంపీటీసీ పెంకే వెంకటరమణమ్మ, నాడు నేడు ఎఇ ప్రసాదు, ఆర్ఇ శ్రీపాద్ ప్రసాదు, మత్స్యకార సొసైటీ జిల్లా అధ్యక్షులు మతా గురునాధరావు, మామిడి బాబ్జీ, కృష్ణ, పంపనబోయిన నూకరాజు, కురందాసు కృష్ణ, ఉపాధ్యాయులు బాబూరావు తదితరులు పాల్గొన్నారు.

## మొక్కలు నాటిన ఎమ్మెల్యే బాబూరావు



**నక్కపల్లి, ఆగస్టు 9 ప్రభాతవార్త**

నాడు నేడు అదనపు తరగతి గదులు నిర్మాణం కోసం మండలంలోని జానకయ్యపేట హైస్కూల్ ప్రాంగణానికి వచ్చిన శాసనసభ్యులు, ఎస్సీ ఎస్టీ అసెంబ్లీ వెల్ఫేర్ కమిటీ చైర్మన్ గొల్ల బాబూరావు చేతుల మీదుగా పచ్చదనం పరిశుభ్రతలో భాగంగా మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టారు. ముందుగా పాఠశాలకు వచ్చిన ఎమ్మెల్యే గొల్ల బాబూరావుకు ఎండివో దెందుకూరి సీతారామరాజు, ఎంఇవో డివిడి ప్రసాదుల ఆధ్వర్యంలో హెచ్‌ఎం కృష్ణమోహన్, ఉపాధ్యాయులు, బాబూరావు, ఎన్.సుబ్బారావు, ఎం.రమణబాబు, జి.కుమారస్వామి, ఎం.నిర్మల, చైతన్య, ఆర్.పద్మావతి, శిరీనా తదితరులు స్వాగతం పలికారు. అనంతరం ఉపాధ్యాయులతో పాఠశాల విద్యా బోధనపై పలు విషయాలు అడిగి తెలుసుకున్నారు. ఎఇ ప్రసాదు ఎంపిటీసీ పెంకె వెంకటరమణమ్మ, ఆర్.ఇ.శ్రీపాద ప్రసాదు, మత్స్యకార సొసైటీ జిల్లా అధ్యక్షులు మతా గురునాధరావు, మామిడి బాబ్జీ, కృష్ణ, కురందాసు కృష్ణ పంపనబోయిన నూకరాజు, కురందాసు సత్తిబాబు తదితరులు ఉన్నారు.

## ఈ క్రాప్ట్ నమోదు చేసుకోవాలి : ఏఓ

**నక్కపల్లి, ఆగస్టు 9 ప్రభాతవార్త**

రైతులు పండించే పంటకు సంబంధించిన ఈ క్రాప్ట్ నమోదు కార్యక్రమాన్ని అన్ని రైతు భరోసా కేంద్రాల్లో రైతులు సకాలంలో నమోదు చేసుకోవాలని మండల వ్యవసాయాధికారి ఉమా ప్రసాదు ఒక ప్రకటనలో మంగళవారం తెలిపారు. రైతు ఆధార్ కార్డు, బ్యాంకు అకౌంట్, పట్టాదారు పాస్‌బుక్ పట్టుకొని వెళ్లి నమోదు చేసుకోవాలని, వ్యవసాయ శాఖ ద్వారా పొందే రాయితీలు పొందాలంటే ఈ క్రాప్ట్ తప్పని సరియని ఏవో తెలిపారు. రైతులు సకాలంలో నమోదు చేసుకుని వ్యవసాయశాఖ సిబ్బందికి సహకరించగలరని కోరారు.

## నాడు-నేడుకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే గొల్ల





**ఎస్.రాయవరం. ఆగస్టు 9 ప్రభాతవార్త**

మండలంలోని వమ్మవరం గ్రామంలో నాడు-నేడు పనులకు పాయకరావుపేట ఎమ్మెల్యే గొల్ల బాబూరావు శంకుస్థాపన చేశారు. నాడు - నేడు రెండువ విడతలో భాగంగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు 63 లక్షల రూపాయలు మంజూరు అయిన సందర్భంగా పనులు ప్రారంభించామని ఆయన తెలిపారు. ముఖ్యమంత్రి వైఎస్. జగన్మోహన్ రెడ్డి రాష్ట్రంలో విద్యాభివృద్ధి కోసం వేలాది కోట్ల రూపాయలు ఖర్చు చేయడం జరుగుతుందని తెలిపారు. ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి విద్యార్థులకు నాణ్యమైన ఆహారం మౌళిక వసతులతో కూడిన విద్యను అందించడమే లక్ష్యంగా పనిచేస్తున్న వ్యక్తి అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, అధికారులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## దేవవరంలో విషాదం .. మాజీ దేవస్థానం చైర్మన్ మృతి



**నక్కపల్లి, ఆగస్టు 9 ప్రభాతవార్త**

మండలంలోని దేవవరం శివారు ఒడ్డిమెట్ట వినాయక ఆలయ కమిటీ మాజీ చైర్మన్ కోనమధుసూదనరావు (70) గుండెపోటుతో మంగళవారం మృతి చెందారు. రైల్వేలో ఉద్యోగం చేస్తూ ఇటీవల రిటైర్ అయిన అనంతరం ఆలయానికి చైర్మన్‌గా పనిచేసిన మధుసూదనరావు గుండెపోటుతో మృతి చెందిన విషయం గ్రామంలో వ్యాపించడంతో దేవవరం గ్రామం విషాదంలో మునిగిపోయింది. ఒక మంచి వ్యక్తిని కోల్పోయామంటూ పలువురు కన్నీరు పర్యంతమయ్యారు. మధుసూదనరావు మృతదేహాన్ని సందర్శించిన సర్పంచ్ గొర్ల రాఘవకుమారి, మాజీ మండల పరిషత్ ఉపాధ్యక్షులు గొర్ల నర్సింహమూర్తి ఘనంగా నివాళ్లు అర్పించారు. వీరితో పాటు మాజీ ఎంపీపీ దేవర సత్యనారాయణ, విశ్రాంతి వీఆర్వో కోన నర్సింహమూర్తి యలమంచిలి సూరిబాబు, సకురు సత్తిబాబు, పకుర్తి బాబ్జీ, గొంప బాబ్జీ, అంగరాజు రామరాజు, మాజీ ఎంపీటీసీ దండు బలరాం రాజులు సంతాపం వ్యక్తం చేశారు.

## జానకయ్యపేటను అభివృద్ధి చేస్తాను : ఎమ్మెల్యే గొల్ల బాబూరావు

**నాడు నేడు పనులకు శంకుస్థాపన**

**నక్కపల్లి, ఆగస్టు 9 ప్రభాతవార్త**



జానకయ్యపేట గ్రామాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేయడమే ప్రధాన లక్ష్యమని పాయకరావుపేట శాసనసభ్యులు, ఎస్సీ, ఎస్టీ అసెంబ్లీ వెల్ఫేర్ కమిటీ చైర్మన్ గొల్లబాబూరావు అన్నారు. నాడు నేడు పనులకు సంబంధించి స్థానిక హైస్కూళ్లలో అద నపు తరగతి గదులకు మంగళవారం శంకుస్థాపన చేశారు. ముందుగా సరస్వతి దేవికి ప్రత్యేక పూజలు చేసిన ఎమ్మెల్మే బాబూరావు ఆ సమయంలో ఒక చిన్నారిని ఎత్తుకొని, దీవెనలు అందజేశారు. అనం తరం జరిగిన సభలో మాట్లాడుతూ విద్య, వైద్యం, తాగునీటికే అధికా ప్రాధాన్యత ఇస్తున్నానని, అందు కోసం నా జీవిత ఆశయం ప్రతి ఇంటికి కొళాయి కనెక్షన్లను అందుకు రూ.200 కోట్లు మంజూరు చేశానని అన్నారు. మత్స్యకారులున్న ప్రాంతం అందులో అందమైన ఈ హైస్కూళ్లకు మరో అంతస్తుకు సంబంధించి నిధులు మంజూరు చేయించి అందులో జూనియర్ కళాశాల్లో ఏర్పాటు చేస్తానని హామీ



ఇచ్చారు. రాజకీయ విభేదాలు కారణంగా గ్రామాల అభివృద్ధి దెబ్బతినకుండా చూడా లని, ఎన్నికల సమయంలోనే తప్ప మిగతా విషయాల్లో ఉండకూడదని అన్నారు. గ్రామంలో అందరూ అన్నదమ్ములు, తల్లిదండ్రులు కలిసి మెలిసి ఉండాలని కోరారు. ప్రధానంగా ప్రతీ ఒక్కరూ ఆరోగ్యం గా ఉండాలని, గ్రామానికి ఉపయోగపడేవిధంగా ప్రయత్నించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా మత్స్యకార సొసైటీ అధ్యక్షులు మాతా గురునాధరావు, శ్రీపతిరాజు, ఎండీవో దెందుకూరి సీతారామరాజు ఎంఇవో డివిడి ప్రసాదు, హెచ్‌ఎం కృష్ణమోహన్, ఎఇ ప్రసాదు, ఎంపీటీసీ పెంకె రమణమ్మ, చైర్మన్ మామిడి కృష్ణ, వైకాపా నాయకులు శీరం నర్సింహమూర్తి, గొర్ల బాబూరావు, యలమంచిలి తాతబాబు, మామిడి బాబ్జీ, మామిడి సత్తిబాబు, పంపినబోయిన నూకరాజు, కురందాసు కృష్ణ, ఉపాధ్యాయులు ఎం.బాబూరావు, ఆర్ఇ శ్రీపాద ప్రసాదు తదితరులు ఉన్నారు.






వైఎస్‌ఆర్ కాంగ్రెస్ పార్టీ పార్లమెంటరీ పార్టీ నాయకుడు, రాజ్యసభ సభ్యులు విజయసాయిరెడ్డి మంగళవారం పంజాబ్ పర్యటనలో భాగంగా అమృత్‌సర్‌లోని స్వర్ణ దేవాలయాన్ని, పార్టిషన్ మ్యూజియం, వాఘా-అట్టారి సరిహద్దు, జలియన్‌వాలాబాగ్ స్మారకాన్ని సందర్శించారు.



విశాఖపట్నం రీజినల్ కోఆర్డినేటర్ టిటిడి చైర్మన్ వై.విసుబ్బారెడ్డిని మర్యాదపూర్వంగా కలిసిన పాయకరావుపేట శాసనసభ్యులుగొల్ల బాబురావు. (నక్కపల్లి, ప్రభాతవార్త)

## ఎమ్మెల్యే గొల్లబాబూరావు జన్మదినోత్సవాన్ని జయప్రదం చేద్దాం : పార్టీ శ్రేణులు

**ఎస్.రాయవరం, ఆగస్టు 9 ప్రభాతవార్త**



పాయకరావుపేట ఎమ్మెల్యే గొల్ల బాబూరావు జన్మదినోత్సవాన్ని బుధవారం పెద్ద ఎత్తున నిర్వహించేందుకు పలు ఏర్పాట్లు చేశామని మంగళవారం ఆ పార్టీ శ్రేణులు తెలిపారు. అడ్డురోడ్డులో స్థానిక విలేకరులతో వైకాపా నాయకులు శీరం నర్సింహమూర్తి గొర్ల బాబూరావు, యలమంచిలి తాతబాబులు మాట్లాడుతూ పుట్టిన రోజు సందర్భంగా ఉపమాక వెంకటేశ్వరస్వామి ఆలయంలో ప్రత్యేక పూజల అనంతరం నక్కపల్లిలో కేక్ కట్ చేసి, 50 పడకల ఆసుపత్రిలో రోగులకు పళ్లు, పండ్లు పాలు పంచిపెట్టిన అనంతరం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయానికి ర్యాలీగా చేరుకుంటామని తెలిపారు. ఈ జన్మదినోత్సవ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని పార్టీ శ్రేణులను కోరారు. ఈ సమావేశంలో వైకాపా నాయకులు గొర్ల నాగఅప్పలరాజు, నల్లల రామకృష్ణ, అల్లు రమణ, సత్తిబాబు, ఎంపీటీసీ దేవుడు, ప్రకాష్‌లు ఉన్నారు.

## పూర్తిస్థాయిలో పరిహారం చెల్లించి విద్యుత్ సబ్ స్టేషన్ కట్టండి : రైతులు

**నక్కపల్లి, ఆగస్టు 9 ప్రభాతవార్త**



మండలంలోని వేంపాడు రెవెన్యూ పరిధిలో ఎపిఇఇసి వారు చెన్నై కారిడార్‌లో భాగంగా పరిశ్రమలు ఏర్పాటుకు అవసరమైన విద్యుత్ సబ్‌స్టేషన్ ఏర్పాటుకు సన్నాహాలు చేయడం దారుణమని సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం.అప్పలరాజు, అమలాపురం ఉప సర్పంచ్ గంటా నర్సింగరావు, సూరకాసుల గోవిందు, అప్పారావులు అన్నారు. మంగళవారం స్థానిక విలేకరులతో మాట్లాడుతూ ఇప్పటి వరకు 2013 భూసేకరణ చట్టం ప్రకారం పరిహారం చెల్లించకుండా అధికారులు దొడ్డిదారిన పనులు చేపట్టేందుకు ప్రయత్నిస్తున్నారని, ఈ పనులను అడ్డుకుంటామని హెచ్చరించారు. అన్ని ప్యాకేజీలు రైతులకు వర్తింపజేయాలని డిమాండ్ చేశారు. అడపా బాబూరావు, అడపా సత్తిబాబు, గోవిందు, గంటా అప్పారావు, అడపా శ్రీను, బాబ్జీలు ఉన్నారు.

## ఘనంగా ఆదివాసుల దినోత్సవం

**గొలుగొండ, ఆగస్టు 9 ప్రభాతవార్త**



కొమిర పంచాయితీ కోదులపాలెం గిరిజన గ్రామంలో గిరిజనులు ప్రపంచ ఆదివాసుల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. అకుపచ్చ జెండా ఎగురవేసి హక్కు సాధనకు చేయి చేయి కలిపి పోరాడదాం అంటూ నినాదాలు చేసారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జన జీవనానికి దూరంగా ఎక్కడో అడవుల్లో కొత్త సంప్రదాయాలు, కట్టుబాట్లతో జీవించే ఆదివాసీలు వారి హక్కులను కాపాడుకోవడం వారు జీవించే అటవీ ప్రాంతాల పరిరక్షణే ప్రాథమిక, ప్రధాన లక్ష్యంగా ప్రపంచ ఆదివాసీ దినోత్సవాన్ని జరుపుకుంటున్నామని, గిరిజనుల హక్కులను కాపాడడం కోసం ఆదివాసీలంతా పోరాటాలు చేస్తున్నారని అన్నారు.

## ఆదివాసుల హక్కులు కాపాడుకోవాలి

**పాడేరు, ఆగస్టు9, ప్రభాతవార్త**



మంగళవారం ప్రపంచ ఆదివాసి దినోత్సవం సందర్భంగా పాడేరు ఆర్టీసీ కాంప్లెక్స్ వద్ద ఆదివాసి ఆటో కార్మికుల సంఘం జెండా ఎగురవేయడం జరిగింది. సంఘం నాయకులు మాట్లాడు తూ ప్రపంచ ఆదివాసుల హక్కులు, సంప్రదాయాలు కాపాడుకోవాలని, సులాభ్ కాంప్లెక్స్ (మరుగుదొడ్లు) పేరుతో ఆటో స్టాండ్ స్థలాన్ని కుదించాలని అధికారులు తనిఖీ చేశారని, వందల మంది కార్మికులు ఈ స్టాండ్ నుంచి ఆటోలు నడుపు కొంటు జీవిస్తున్నారు. గతంలో ఆటో స్టాండ్‌కు ఇచ్చిన స్థలం అలానే కొనసాగించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎల్.సుందరరావు, నర్సయ్య, సంజీవరావు, ప్రసాద్, కొండబాబు, రవి, ఆటో కార్మికులు పాల్గొన్నారు.

## ఆంధ్రప్రదేశ్ ఆదివాసి వికాస్ పరిషత్ ఆధ్వర్యంలో ఆదివాసీ దినోత్సవం

**పాడేరు, ఆగస్టు9, ప్రభాతవార్త**



ఆంధ్రప్రదేశ్ ఆదివాసి వికాస్ పరిషత్, పాడేరు శాఖ ఆధ్వర్యంలో ప్రపంచ ఆదివాసీ ప్రజల దినోత్సవం సందర్భంగా ఉదయం 11:50 నుండి సాయంత్రం మూడు గంటల వరకు పాడేరు లక్ష్మీ ప్రసన్న ఒకేషనల్ జూనియర్ కాలేజ్‌లో జిల్లా అధ్యక్షులు బూడిద చిట్టిబాబు ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించటం జరిగింది. ఈ సమావేశమునకు ఆదివాసి వికాస పరిషత్ రాష్ట్ర అధ్యక్షులు అడపా బొంజు నాయుడు, ఉపాధ్యక్షులు అడపా నాగం నాయుడు, జిల్లా కార్యనిర్వాహక ఉపాధ్యక్షులు కూడా మచ్చయ్య, మహిళా విభాగం ఉపాధ్యక్షురాలు ఎస్.సావిత్రి, ఆర్.రవణమ్మ, దారాలమ్మ, కోశాధికారి రంజి చిన్నయ్య, కార్యవర్గ సభ్యులు కూడా భీమ్‌బాబు, శ్రీరాములు, మండల అధ్యక్షులు అడపా నరసింహమూర్తి నాయుడు, అడపా శ్రీనివాస నాయుడు మొదలగు వారు పాల్గొని ఆదివాసి వికాస పరిషత్తు జాతీయ వ్యవస్థాపక అధ్యక్షులు రామ్ దయల్ ముండా, కార్తీక ఓరాన్ వారి చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘన నివాళులర్పిస్తూ ఆదివాసి దినం యొక్క ప్రాముఖ్యత గురించి, చట్టాల గురించి పార్టీలకు అతీతంగా వ్యవహరించి ఆదివాసులకు సంక్రమించిన హక్కులు, చట్టాలు పరిరక్షించుకోవాలని రాష్ట్ర అధ్యక్షులు ఉపాధ్యక్షులు అవగాహన కల్పించడం జరిగింది. త్వరలోనే మండల కార్యవర్గాలతోపాటు అన్ని పంచాయతీల్లో కార్యవర్గాలు ఏర్పాటు చేసి ఆదివాసి చట్టాలపై హక్కులపై అవగాహన కార్యక్ర మాలు నిర్వహించి ఆదివాసి వికాస్ పరిషత్ యొక్క ఆశయం, లక్ష్యం నిర్వహిస్తామని కార్యక్రమంలో హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో సుమారు 150 మందితో ఘనంగా ఆదివాసి దినోత్సవం నిర్వహించడం జరిగింది.





**నాడు-నేడు పనుల్లో భాగంగా మండలంలో జానకయ్య పేట హైస్కూల్‌కి వచ్చిన ఎమ్మెల్యే గొల్లబాబూరావును ఉపాధ్యాయులు హెచ్ఎం కృష్ణమోహన్ ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించిన దృశ్యం... ముందుగా చిన్నారిని ఎత్తుకుని దీవించిన ఎమ్మెల్యే గొల్లబాబూరావులు కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఎం.బాబూరావు, ఎం.నిర్మల, ఎన్.పద్మావతిలు ఉన్నారు. (నక్కపల్లి -ప్రభాతవార్త)**

## రూ.134 కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు

**పాడేరు, ఆగస్టు 9 ప్రభాతవార్త**



ప్రపంచ ఆదివాసీ దినోత్సవం సందర్భంగా రూ.134 కోట్ల అభివృద్ధి పనులకు ఉపముఖ్యమంత్రి గిరిజన సంక్షేమ శాఖ మంత్రి పీడిక రాజన్న దొర పరిశ్రమలు ఐటి శాఖల మంత్రి గుడివాడ అమర్‌నాథ్ సంయుక్తంగా ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేశారు. రాష్ట్ర 8 ఐటిడిఏ పరిధిలోని రూ.119 కోట్ల వ్యయంతో చేపట్టిన ఐదు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, రూ.15 కోట్లతో చేసిన తొమ్మిది పనులను ప్రారంభించారు. ముందుగా ఐటిడిఏ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ప్రదర్శన స్టాల్స్‌ను మంత్రులు తిలకించారు. వెలుగు ఆధ్వర్యంలో విడివికె ఉత్ప త్తులు, గిరిజన సహకార సంస్థ ఉత్పత్తుల ప్రదర్శన, రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథ కాలు, అభివృద్ధి పనులు, మన బడి నాడు నేడు, నాడు నేడులో ఆసుపత్రుల అభివృద్ధి రూ.500 కోట్ల తో నిర్మిస్తున్న వైద్య కళాశాల, రహదారులు నిర్మాణాలపై ఏర్పాటు చేసిన ఛాయా చిత్ర ప్రదర్శనను మంత్రులు తిలకించారు. 251 స్వయం సహాయ సంఘాలకు రూ.6 కోట్ల 44 లక్షల బ్యాంకు లింకేజిని మంత్రుల చేతుల మీదుగా చెక్కును మహిళలకు పంపిణీ చేశారు.

**అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు**

ప్రపంచ ఆదివాసీ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో వివిధ పాఠశాలల విద్యార్థులు చేసిన నృత్య ప్రదర్శనలు అలరించాయి. ఆంధ్రప్రదేశ్ అరుణాచల్ ప్రదేశ్, బీహార్, గుజరాత్, కర్నాటక, కేరళ, మణిపూర్, మేఘాలయ, మిజోరాం, నాగాలాండ్, ఒడిశా, సిక్కిం, త్రిపుర, పశ్చిమ బెంగాల్ రాష్ట్రాల వస్త్రధార ప్రదర్శన ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో గిరిజన సంక్షేమ శాఖ ఇఎన్‌సి శ్రీనివాస్, వెలుగు ఎపిడి మురళి తదితరులు పాల్గొన్నారు.

## పాడేరులో విజయవంతమైన బీజేపీ

### యువ సంఘర్షణ యాత్ర -200 బైక్‌లతో భారీ ర్యాలీ

**పాడేరు, ఆగస్టు 9, ప్రభాతవార్త**



వైసీపీ విధానాలను నిరసిస్తూ రాష్ట్ర వ్యాప్తంగా బీజేపీ యువ మోర్చా ఆధ్వర్యంలో అరకు, పాడేరు నియోజకవర్గంలో మంగళవారం హుకుంపేట మండలం మఠం నుండి గుత్తులపుట్‌పై నుండి యువ సంఘర్షణ యాత్ర చింతలవీధి, మీదుగా పాడేరు పట్టణంలో భారీ సంఖ్యలో యువమోర్చా కార్యకర్తలు బైక్ ర్యాలీలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి యువ సంఘర్షణ యాత్ర ప్రముఖ వంశీ యాదవ్ ముఖ్య అతిథిగా ర్యాలీలో పాల్గొన్నారు. వైసీపీ పోవాలి.. బీజేపీ రావాలి.. నరేంద్రమోదీ నాయకత్వం వర్ధిల్లాలి.. జేపీ నడ్డా నాయకత్వం వర్ధిల్లాలి.. సోము వీర్రాజు నాయకత్వం వర్ధిల్లాలి.. అనే నినాదంతో పట్టణంలో ర్యాలీ సాగింది. ఈ సందర్భంగా పాడేరు అంబేద్కర్ సెంటర్‌లో ప్రపంచ ఆదివాసీ దినోత్సవ వేడుకలను బిర్సా ముండా చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం డా.బి.ఆర్.అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వంశీ యాదవ్ వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా యాత్ర ప్రముఖ వంశీ యాదవ్ మాట్లాడుతూ రాష్ట్రంలో నిరంకుశ పాలన సాగుతోందని, వైసీపీకి ఒక్క ఛాన్సు ఇస్తే ఆదివాసీల గ్రామ పంచాయతీలో నిధులు కూడా మళ్లిస్తున్నారని, గిరిజన ప్రాంతాల్లో ఉపాధి అవకాశాలు లేకుండా ఉందన్నారు. గిరిజన యువతకు స్పెషల్ డిఎస్సీ కూడా ప్రకటించలేదన్నారు. జాబ్ మేళా అనే సాకుతో యువత మోసం చేస్తున్నారని, పాఠశాలలు విలీనం చేస్తూ గిరిజన ప్రాంతాల్లో విద్యకు కూడ దూరం చేసే ప్రయత్నం చేస్తున్నారని, ప్రధానమంత్రి నరేంద్రమోదీ పథకాలను స్టిక్కర్ అంటించి రాష్ట్ర ప్రభుత్వ పథకాలుగా రాష్ట్ర ప్రభుత్వం అవలంభిస్తున్న అరాచకం బీజేపీ యువ మోర్చా తీవ్రంగా వ్యతిరేకిస్తుందని రాబోయే ఎన్నికల్లో యువత బీజేపీ మద్దతు ఇవ్వాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గిరిజన మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు కురుసా ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ విధానాలను ముఖ్యంగా రాష్ట్రంలో 2 లక్షల యువతకు ఉద్యోగ నియమాలను భర్తీ చేస్తామని చెప్పి అధికారంలోకి వచ్చిన వైసీపీ అధినేత జగన్మోహన్ రెడ్డి వైఖరిని నిరసిస్తూ కేంద్ర ప్రభుత్వ నిధులును పక్కదారి మళ్లించడం గిరిజనులకు స్పెషల్ డిఎస్సి ఇవ్వలేదని రాష్ట్ర గిరిజన మోర్చా అధ్యక్షుడు కురుసా ఉమా మహేశ్వరరావు ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఇన్‌ఛార్జి పెనుమత్స పరుసరామరాజు, అరకు యువ మోర్చా అధ్యక్షుడు లకే భాస్కర్, జిల్లా బీజేపీ అధ్యక్షుడు పాంగి రాజారావు, రాష్ట్ర గిరిజన మోర్చా అధ్యక్షుడు కురుసా ఉమామహేశ్వరరావు, జాతీయ గిరిజన మోర్చా ఉపాధ్యక్షుడు కెవివి సత్య నారాయణ రెడ్డి, రాష్ట్ర గిరిజన మోర్చా కోశాధికారి భారతి, జిల్లా బీజేపీ కార్యదర్శి స్వప్న కుమారి, జిల్లా మహిళా మోర్చా అధ్యక్షురాలు తాంగుల సత్యవతి, రాష్ట్ర గిరిజన మోర్చా ప్రధాన కార్యదర్శి కూడా కృష్ణారావు, రాష్ట్ర బీజేపీ కార్యదర్శి మఠం శాంతకుమారి, జిల్లా ప్రధాన కార్యదర్శులు సల్లా రామకృష్ణ, డా.రాఘవేంద్రరావు, యువ సంఘర్షణ యాత్రలి మీడియా ఇన్‌చార్జి రవికుమార్ పెనుమాక యువ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు మునుముల గోపాల పాత్రుడు కిరణ్ బావిశెట్టి, యువ మోర్చా జిల్లా ఉపాధ్యక్షుడు పాంగి మత్యకొండబాబు, జిల్లా ఉపాధ్యక్షుడు సరభ వేమనబాబు, బీజేపి పాడేరు మండల అధ్యక్షుడు పాంగి రవిచంద్ర, గిరిజన మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కాకర చిన్నయ్య భారత్ అనంతయ్య, మండలాల బీజేపీ యువ మోర్చా అధ్యక్షులు, యువకులు యాత్రలో పాల్గొన్నారు.

## జనసేన ఆధ్వర్యంలో ప్రపంచ ఆదివాసీ దినోత్సవం వేడుకలు

**పాడేరు, ఆగస్టు9, ప్రభాతవార్త**



అల్లూరి సీతారామరాజు జిల్లా కేంద్రం పాడేరులో జనసేన పార్టీ కార్యాలయంలో ఆదివాసీ దినోత్సవం పాడేరు, అరకు పార్లమెంట్ ఇన్‌చార్జ్ డా.వంపురు గంగులయ్య ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. స్వాతంత్ర ఉద్యమంలో పాల్గొన్న ఆదివాసి అమరవీరులకు నివాళులు అర్పించి ఆ మహనీయుల స్ఫూర్తిని ఆదర్శంగా తీసుకుని ప్రతి ఒక ఆదివాసీ తమజాతి మనుగడ కాపడవలిసినటువంటి అవసరాన్ని గుర్తించి భవిష్యత్ తరాలకు ఆదర్శంగా నిలబడాలి నేటి యువతరం రాజకీయాలలో సైతం ప్రధాన భూమిక పోషించి మనకు గల రాజ్యాంగ పరమైన హక్కులు, చట్టాలు, పరిరక్షించ వలిసిందిగా పిలుపునివ్వడం జరిగింది. ఈ సందర్భంగా జనసేన పార్టీ సిద్ధాంతాలు, ఆశయాలకు ఆకర్షితులై పాడేరు, జి.మాడుగుల చింతపల్లి, మండలాలకు చెందిన అనేకమంది వైసీపీ కార్యకర్తలు జనసేన పార్టీ ఇన్‌చార్జ్ డా.వంపురు గంగులయ్య చేతుల మీదు కండువా కప్పుకుని పార్టీలోకి చేరారు. వారిని సాదరంగా పార్టీలోకి ఆహ్వానించడమైనది. పాడేరు మండల అధ్యక్షులు నందోలి మురళి కృష్ణ, ఉపాధ్యక్షులు సాలేబు అశోక్, నాయడు, బలిజ కోటేశ్వరరావు (హుకుమాపేట) జి.మాడుగుల మండల అధ్యక్షులు మసాడి భీమన్న, చింతపల్లి నాయకులు బుజ్జిబాబు, పండు, రవి, మండలాల ముఖ్యనాయకులు పాల్గొన్నారు.

## బిర్సాముండాకు ఘన నివాళులు

**పాడేరు, ఆగస్టు 9, ప్రభాతవార్త**

భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో ప్రపంచ ఆదివాసీ దినోత్సవం సందర్భంగా అల్లూరి సీతారామరాజు జిల్లా హుకుంపేట మండలం మఠం గ్రామంలో వనవాసి కళ్యాణ్ ఆశ్రమంలో బిర్సా ముండాకు బీజేపీ అరకు జిల్లా అధ్యక్షుడు పాంగి రాజారావు బీజేపీ గిరిజన మోర్చా అధ్యక్షుడు, కురుసా ఉమా మహేశ్వరరావు, గిరిజన మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుడా కృష్ణారావు, రాష్ట్ర బీజేపీ కార్యదర్శి మఠం శాంతకుమారి, జిల్లా ప్రధాన కార్యదర్శి సల్లా రామకృష్ణ, రాష్ట్ర గిరిజన మోర్చా కోశాధికారి భారతి, యువ మోర్చా రాష్ట్ర యువ సంఘర్షణ యాత్ర ప్రముక్ వంశీ యాదవ్, బిర్సా ముండా చిత్రపటానికి పూలమాలలు ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర యువమోర్చా కార్యవర్గ సభ్యుడు మునుముల గోపాల పాత్రుడు, యువ మోర్చా జిల్లా అధ్యక్షుడు లకే భాస్కర్, జిల్లా యువ మోర్చా ఉపాధ్యక్షుడు పాంగి మత్యకొండబాబు, జిల్లా బీజేపీ ఉపాధ్యక్షుడు సరభ వేమనబాబు, పాడేరు బిజెపి మండల అధ్యక్షుడు పాంగి రవిచంద్ర, తదితరులు హాజరయ్యారు.

## పుస్తకావిష్కరణ చేసిన డిప్యూటీ సీఎం

**పాడేరు, ఆగస్టు 9 ప్రభాతవార్త**



గిరిజన సంస్కృతిక పరిశోధన, శిక్షణ మిషన్ ఆధ్వర్యంలో రచయిత కరణం సత్యనారాయణ రచించిన యోధుడు అల్లూరి శ్రీరామరాజు మరుగున పడిన గిరిజన యోధులు పితూరి స్వేచ్ఛ కోసం 1922-24 మరుగున పడిన మన్యం జాతీయ పోరాటంపై రచించిన పుస్తకాన్ని ఉప ముఖ్యమంత్రి పీడిక రాజన్న దొర, అతిధులు చేతుల మీదుగా ఆవిష్కరించారు.

## గిరిజన విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో ప్రపంచ ఆదివాసీ దినోత్సవం

**పాడేరు, ఆగస్టు9, ప్రభాతవార్త**



అల్లూరి జిల్లా పాడేరు మండలంలో గిరిజన విద్యార్థి సంఘం (జిఎస్‌యు) భవనంలో జిల్లా అధ్యక్షులు బూడిదే సుమన్ ఆధ్వర్యంలో ప్రపంచ ఆదివాసీ దినోత్సవం వేడుకలు జరిగాయి. ఈ కార్యక్రమంలో జేఏసీ ముఖ్య సలహాదారులు సొనాయి, గంగరాజు మాట్లాడుతూ ప్రపంచం ఆదివాసిగా మూలవాసులుగా జరుపుకొనే ఒక గొప్ప పండుగ గిరిజన జాతి, ప్రజలు మనోభావాలను పరిగణనలోకి తీసుకుని కాపాడుకోవాలన్నారు. మన సంస్కృతి సాంప్రదాయాలు, పూర్వీకులు ఎంతో గొప్పగా ఆచరిస్తూ ఇతర దేశాలవారికి మన యొక్క సంస్కృతి సాంప్రదాయాల కీర్తి ప్రతిష్టలను చెప్పుకొనే విధంగా ఆచరణలో ఉంచారు. నాటి నుంచి నేటి వరకు ఆదివాసీ ప్రజలు పూర్వీ కులు భూమికోసం, అడివికోసం ఎన్నో ఉద్యమాలు చేసి ప్రాణత్యాగాలు చేసిన వ్యక్తులు ఎందరో వున్నా రన్నారు. ఆదివాసీ ప్రాంతాలలో స్వయం ప్రతిపత్తి పాలన ఆదివాసులకు మాత్రమే ఉందని ఆదివాసీ ప్రాంతాలలో బ్రిటీష్ వారి పాలనలో ఆదివాసులకున్న హక్కులు, చట్టాలను కాలరాసి బానిసలుగా వాడుకొని విలాసవంతంగా ఉండేవారు. భిర్సాముండ, కోమరం భీమ్, గాం మల్లుదొర, గాం గంటం దొర, ఎందరో మన ఆదివాసీ స్వాతంత్ర్య సమర యోధులు ఆనాడు భూమికోసం, అడవికోసం, హక్కు లు కోసం పోరాడి వాళ్ల ప్రాణలు సైతం అర్పించిన మహోన్నత నాయకులు ఆదివాసీ బిడ్డలన్నారు. ఆదివాసులు ప్రధానంగా సంస్కృతి, సాంప్రదాయాలు కాపాడుకొలేని పరిస్థితులలో ఆదివాసీ జాతి రాను రాను కనుమరుగవుతూ అగ్రవర్ణాల కబంధ హస్తాల్లో చిక్కుకుపోతుందన్నారు. గిరిజన హక్కులపై అవగాహన కల్పిస్తూ ప్రజల హక్కులపై చైత్యం తీసుకొచ్చి, కాపాడుకొనే ప్రయత్నం చెయ్యాని అన్నారు. ఆదివాసులకు అత్యంత అవసరమైన చట్టాలు 1/70 భూ బదలాయింపు నిరోధక చట్టం, 5వ షెడ్యూల్ ప్రాంతాలలో పటిష్టంగా అమలు చెయ్యాలని అటవి హక్కుల చట్టం (2005) పీసా చట్టం మొదలయిన చట్టాలు కాపాడుకొనే బాధ్యత ప్రతిఒక్కరిపై ఉందని తెలిపారు. మహిళ ఉద్యోగులు, కృష్ణవేణి, ఈశ్వరి, ఆదివాసీ సంస్కృతిక కళ సమితి సర్రే సింహాచలం, లీలాప్రసాద్ (మాజీ జిఎస్‌యు) బి.మాధవరావు (సెక్రెటరీ), ప్రభాకర్, నాని, ప్రశాంత్, వెంకట్, డేవిడ్, అంజిత విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగా ప్రపంచ ఆదివాసీ దినోత్సవ వేడుకలు

### గిరిజన హక్కులపై గళమెత్తిన పెదలబుడు సర్పంచ్ పెట్టెలి దాసుబాబు

**అరకులోయ ఆగస్టు 9 ప్రభాతవార్త**



అరకులోయ మండలం పద్మాపురం మేజర్ పంచాయతీ పరిధిలోకి వచ్చే బొండంగుడ గ్రామంలో మంగళవారం ప్రపంచ ఆదివాసీ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. తెలుగుదేశం, వైఎస్ ఆర్‌సీపీ, సీపీఎం, సిఐటియు ప్రజా సంఘాలు సంయుక్తంగా నిర్వహించిన ఈ వేడుకల్లో నాయకులు గిరిజనులు అధిక సంఖ్యలో పాల్గొని వేడుకను ఘనంగా జరిపారు. గిరిజన సంప్రదాయంలో వస్త్రాలు ధరించి, పురాతన కాలం నుంచి ఉపయోగించే ఆయుధాలను చేతబూనారు. నాటి ఆదివాసీ సాంస్కృతిక సంప్రదాయాలకు అనుగుణంగా గొప్పతనాన్ని వేడుకలో నాయకులు వివరించారు. ఈ సందర్భంగా ముఖ్యఅతిథిగా పాల్గొన్న పెదలబుడు సర్పంచ్ పెట్టెలి దాసుబాబు మాట్లాడుతూ హరించుకుపోతున్న గిరిజన హక్కులపై గళమెత్తారు. 75 ఏళ్ల స్వతంత్ర భారత దేశంలో గిరిజనులు ఇప్పటికీ అణచబడుతున్నారన్నారు. అన్యాయం జరిగిందని నిరసించిన గిరిజనులనే పోలీస్‌లతో కొట్టించి జైళ్లలో పెడుతున్నారని ఇంతకంటే దారుణం ఏమైనా ఉంటుందా? అని ప్రశ్నించారు. గిరిజన ప్రాంతంలో ఎవరైనా తవ్వకాలు తవ్వాలంటే అది గిరిజనుడే చేయాలని, కానీ ఎవరి అనుమతి లేకుండా దొడ్డి దారిని ప్రభుత్వం నేరుగా గిరిజన సంపదను దోచుకోవడానికి పూను కోవడం ఎక్కడా చూడలేదని దాసుబాబు ఆరోపించారు. గిరిజనుల హక్కులు చట్టాలను హరించేలా వ్యవహరించే ప్రభుత్వాన్ని గద్దె దించేలా నాయకులందరూ ఏకతాటిపై నిలవాలని విజ్ఞప్తి చేశారు. ఒక పక్క గిరిజనేతరులకు గిరిజన ప్రాంతంలో ఎటువంటి హక్కులు ఉండవని చెబుతూనే మరో పక్క వారికి ఇంటి పట్టాలకు ప్రభుత్వమే నేరుగా జీవో ఇవ్వడం వంటి ద్వంద్వ నీతి దేనికోసమని ఆయన అన్నారు. తెలుగుదేశం పార్టీ ఎస్టీ సెల్ రాష్ట్ర అధ్యక్షులు సివేరి దొన్ను దొర, సీపీఎం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, జిల్లా ఉపాధ్యక్షులు కిల్లో సురేంద్ర, సీఐటీయు జిల్లా ఉపాధ్యక్షులు బాలదేవ్, మండల కార్యదర్శి రామారావు, పద్మాపురం ఉప సర్పంచ్ భగత్ రామ్, సర్పంచ్ సుష్మిత, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ రాజా రమేష్, బూర్జ లక్ష్మి, ఇచ్చావతి, బిబి లక్ష్మి, తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## గిరిజన హక్కులు చట్టాలను పటిష్టంగా అమలు చేయాలి

### గిరిజన సంఘం ప్రధాన కార్యదర్శి కిల్లో సురేంద్ర డిమాండ్

**అరకులోయ, ఆగస్టు 9 ప్రభాతవార్త**



అరకువేలి మండలం పద్మపురం పంచాయతీ బొండంగుడలో ఆదివాసీ యువత లైన పి.లచ్చు, పేసా సెక్రటరీ కె.మహేష్ ఆధ్వర్యంలో పద్మపురం ఉప సర్పంచ్ జె.భగత్ రాం అధ్యక్షతన జరిగిన ఆదివాసీల దినోత్సవం ఆదివాసీల సాంస్కృతిక, సంప్రదాయాలతో కన్నుల పండుగగా ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో వివిధ ఆదివాసీల సంఘాలు, ప్రజాసంఘాలు, ప్రజాప్రతినిధులు, అధికార, ప్రతిపక్షాలకు చెందిన ఆదివాసీల నాయకులు పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న గిరిజన సంఘం ప్రధాన కార్యదర్శి కిల్లోసురేంద్ర మాట్లాడుతూ గిరిజనుల హక్కులు చట్టాలను పటిష్టంగా అమలు చేయాలన్నారు. కేంద్ర ప్రభుత్వం తీసుకు వస్తున్న అటవీ, పర్యావరణ పరిరక్షణకు చట్టచవరణ బిల్లుకు వ్యతిరేకంగా గిరిజనులు పోరాటం చెయ్యాలని పిలుపునిచ్చారు. ఈ చట్టం అమలైతే గిరిజనులకు ఆడివిపై హక్కులేకుండా పోతుందని ఆదివాసీల ప్రాంతాల్లో అమలులో ఉన్న గ్రామసభల అధికారం, అటవీహక్కులు చట్టం అధికారలు ప్రశ్నార్థకంగా మారుతున్నాయని తక్షణమే కేంద్రప్రభుత్వం అటవీ, పర్యావరణ పరిరక్షణకు చట్టచవరణ బిల్లు వెనక్కు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అలాగే ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం షెడ్యూల్ ఏరియాలో నివసిస్తున్న గిరిజనేతరులకు ఒకటిన్నర చెంట్లు ఇల్లు స్థలానికి హక్కుకల్పించాలని ముఖ్యమంత్రి కార్యాలయం జారిసేసిన సర్క్యూలర్ రద్దు చెయ్యాలని డిమాండ్ చేశారు. ఆదివాసీలకు ఏజెన్సీలో వందశాతం రిజర్వేషన్లు కల్పిస్తున్న జీవో 3 చట్టబద్ధత కల్పించాలన్నారు. ఈ సమావేశంలో పాల్గొన్న వివిధ, గిరిజన, ప్రజ సంఘాల నాయకులు, వివిధ పార్టీల ప్రజాప్రతినిధులు పాల్గొని మాట్లాడారు. ఆదివాసి ప్రాంతంలో 1/70 చట్టం పటిష్టంగా అమలు చేయాలని, ముఖ్యమంత్రి కార్యాలయం జారీచేసిన గిరిజనేతరులకు గిరిజన ప్రాంతాల్లో ఇల్లు హక్కు కల్పించాలని జారిసేసిన సర్కులర్ రద్దు చెయ్యాలని, జీవో నంబర్ 3 చట్టబద్ధత కల్పించాలని డిమాండ్ చేశారు. అరకువేలి మార్కెట్ యార్డు చైర్మన్ కె.రావు రమేష్, ఆదివాసీల జె.ఏసీ సలహాదారు ఎస్.దొన్నుదొర, పెదలబుడు చర్పంచ్ పి.దాసుబాబు, మాదల సర్పంచ్ కె.శ్రీను, తెలుగు మహిళ నాయకురాలు బి.బి.లక్ష్మీ, గిరిజన సంఘం కార్యదర్శి పి.రామన్న, ఉపాధ్యక్షుడు కె.రామారావు. సీఐటీయూ కార్యదర్శి పి.బాలదేవ్, ఆదివాసీలు పాల్గొన్నారు.

## ఆదివాసి దినోత్సవం రోజున అంధకారంలో అరకులోయ

**అరకులోయ ఆగస్టు 9 ప్రభాతవార్త**



పర్యాటక కేంద్రమైన అందాల అరకులోయ మంగళవారం అంధకారంలో మగ్గింది. అది కూడా ఆదివాసి దినోత్సవం రోజున అరకులోయ చిమ్మ చీకట్లో దర్శనం ఇచ్చింది. మధ్యాహ్నం నుండి రాత్రి వరకు అరకులోయలో విద్యుత్ సరఫరా లేకపోవడంతో స్థానికులు పర్యాటకులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఇదిలా ఉండగా ఆదివాసి దినోత్సవం రోజున అంతర్జాతీయంగా పేరుగాంచిన అరకులోయలో విద్యుత్ సరఫరా లేకపోవడంతో పలు విమర్శలకు తావిచ్చింది. ఆదివాసి దినోత్సవం నాడు అరకులోయ అంధకారంలో మగ్గడంతో మండల వాసులు ఆవేదన వ్యక్తం చేశారు. ఒక పూటంత అరకులోయలో విద్యుత్ సరఫరా లేకపోవడంతో అందాల అరకులోయ కాస్తా వెలవెలబోయింది.

## రైలు నుండి జారిపడి గుర్తు తెలియని వ్యక్తి మృతి

**యలమంచిలి, ఆగస్టు 9 ప్రభాతవార్త**

నర్సింగపల్లి రైల్వే స్టేషన్ మధ్య మంగళవారం ఉదయం 10 గంటల సమయంలో రైలు నుండి జారిపడి గుర్తు తెలియని వ్యక్తి మృతి చెందినట్లు తుని రైల్వే పోలీస్ స్టేషన్ ఎస్ఐ షేక్ అబ్దుల్ మారుఫ్ తెలిపారు. చనిపోయిన వ్యక్తి వయసు సుమారు 35 సంవత్సరాలు ఉండగా నీలం రంగు ప్యాంటు కాషాయం రంగు ఫుల్ చేతులు చొక్కా ధరించి ఉన్నాడని కుడి చేతి పై కేఎం అక్షరాల పచ్చబొట్టు ఉందని వివరాలు తెలిపారు. మృతునికి సంబంధించి ఎవరైనా తుని రైల్వే పోలీస్ అధికారులను సంప్రదించాలని కోరారు. మృతదేహాన్ని తుని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు వెల్లడించారు.

# అనాధ బాలలకు కంటి పరీక్షలు



**కొత్తూరు, ఆగస్టు 9 ప్రభాతవార్త :**
మండల కేంద్రం పరిధిలో గల సెయింట్ జోసెఫ్ కాన్వెంట్ మరియు చిల్డ్రన్ హాస్టల్‌లో మంగళవారం శ్రీకాకుళం పట్టణానికి చెందిన ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో 69 మంది బాలలకు కంటి పరీక్షలు చేపట్టారు. ఈ మేరకు కంటి తనిఖీల్లో సమస్యలున్న బాలలకు రెడ్‌క్రాస్ సొసైటీ ద్వారా విశాఖకు చెందిన ఎల్.వి.ప్రసాద్ ఇన్‌స్టిట్యూట్‌లో ఆపరేషన్లు ఉచితంగా అందిస్తామని ప్రోగ్రాం కోఆర్డినేటర్ కె.సత్యన్నారాయణ 'ప్రభాతవార్త'కు తెలిపారు. తనిఖీల్లో ఇద్దరు బాలలకు రిఫరల్‌కు పంపించాల్సి ఉందని ఒకరికి కంటి అద్దాలు అవసరమని ఆయన తెలిపారు. మిగిలిన 63 మంది పిల్లలందరూ నార్మల్‌గా ఉందన్నారు. కార్యక్రమంలో ఆప్తాలమిక్ అసిస్టెంట్ వై.పావని, ప్రోగ్రాం కోఆర్డినేటర్ కె.సత్యన్నారాయణ మండల కన్వీనర్ పొగిరి రవి, రెడ్‌క్రాస్ వాలంటీర్లు జి.పవన్‌కుమార్, పి.కళ్యాణ్‌లతో పాటు సెయింట్ జోసెఫ్ కాన్వెంట్ ఇన్‌చార్జ్ సెయింట్ రోసిలిన్ మరియు సిస్టర్లు పాల్గొన్నారు.

# మహిళలంతా బాధ్యతపడి జెండా ఎగురవేయాలి

## ఎంపీపీ తమ్మినేని శారదమ్మ



**ఆమదాలవలస, ఆగస్టు 9 ప్రభాతవార్త :**
75వ స్వాతంత్ర్య దినోత్సవ సందర్భంగా గ్రామాల్లో మహిళలంతా ఐకమత్యంగా, బాధ్యత పడి మన త్రివర్ణ పతాకం అయిన జాతీయ జెండాను ప్రతి ఇంటి మీద ఎగిరేటట్లు చూడాలని ఆమదాలవలస మండల పరిషత్ ప్రథమ పౌరురాలు తమ్మినేని శారదమ్మ కోరారు. మంగళవారం తొరగాం గ్రామ సంఘంలో స్వయంశక్తి సంఘాల మహిళల సమావేశంలో పాల్గొని ఆజాద్‌కా అమృత్ మహోత్సవ్‌లో భాగంగా మహిళలతో ర్యాలీగా పాల్గొని హర్‌ఘర్ తిరంగా అని ప్రధానమంత్రి నరేంద్రమోడీ పిలుపు మేరకు ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు ఆగస్టు 15 వరకు మహిళలంతా ఈ జాతీయ పండగ సందర్భంగా ఉత్సాహంగా పాల్గొని జాతీయ భావాన్ని పెంపొందింపజేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో వెలుగు క్లస్టర్ కోఆర్డినేటర్లు చంద్రరావు, రమణ, గ్రామసంఘం అధ్యక్షురాలు తమ్మినేని ధనలక్ష్మి, విఓఎ డి.కుమారి తదితరులు పాల్గొన్నారు.

# తిమ్మయ్యపేటలో ప్రపంచ ఆదివాసి దినోత్సవ సంబరాలు



**రాజాం, ఆగస్టు 9 ప్రభాతవార్త :**
రాజాం నియోజకవర్గం తిమ్మయ్యపేటలో గిరిజన కాలనీ అభివృద్ధికి ప్రభావతి జాగృతి ట్రస్టు వ్యవస్థాపకులు సప్పటి వసంతరావు చేసిన కృషి ప్రశంసనీయమని రాజాం మున్సిపాలిటీ కమిషనర్ కృష్ణారావు అన్నారు. ప్రపంచ ఆదివాసి దినోత్సవం సందర్భంగా రోటరీక్లబ్ శ్రీకాకుళం, ప్రభావతి జాగృతి ట్రస్టు పొందూరు సంయుక్త ఆధ్వర్యంలో జిఎంఆర్ వరలక్ష్మి కేర్ ఆసుపత్రి రాజాం సహకారంతో ఏర్పాటు చేసిన వైద్య శిబిరం ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆయన విచ్చేసి మాట్లాడారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు గిరిజన అభివృద్ధికి చేస్తున్న పథకాలు సద్వినియోగపర్చుకుని మరింతగా అభివృద్ధి చెందాలని ప్రజలకు పిలుపునిచ్చారు. ఇటీవల పదవ తరగతి, ఇంటర్మీడియెట్‌లో ఉత్తీర్ణులైన విద్యార్థులకు ప్రభావతి జాగృతి సంస్థ వ్యవస్థాపకులు ఎస్.వసంతరావు ముఖ్యఅతిథి చేతుల మీదుగా సర్టిఫికేట్, బంగారు పతకం మరియు నగదు బహుమతి అందజేశారు. ఈ కార్యక్రమంలో రోటరీక్లబ్ శ్రీకాకుళం కార్యదర్శి బి.శ్రీనివాస్, డాక్టర్ సందీప్, కేర్ ఆసుపత్రి మేనేజర్ ఆర్.చక్రపాణి, గ్రామపెద్దలు పాలవలస రాము, అమిటి బలరాం, పి.లక్ష్మి, యువజనులు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# వెండి కిరిటీం బహూకరించిన బాలక్రిష్ణ దంపతులు



**పాతపట్నం, ఆగస్టు 9 ప్రభాతవార్త :**
శ్రీకాకుళం జిల్లా మందస మండలం జొల్లండ గ్రామానికి చెందిన వడిశ బాలక్రిష్ణ, హేమలత దపంతులు శ్రావణ మంగళవారం సందర్భంగా ఉత్కళాంధ్ర ఇలవేల్పయిన శ్రీ నీలమణి దుర్గ అమ్మవారికి వెండి కిరిటాన్ని బహూకరించారు. ఈ కిరిటీం 2580 కేజీల వెండితో తయారు చేయబడిందని తెలిపారు. వీరు గతంలో కూడా ఓ వెండి కిరిటీం అమ్మవారికి బహుమతిగా ఇచ్చినట్టు ఆలయ కార్యనిర్వహణాధికారి టి.వాసుదేవరావు తెలిపారు. అమ్మవారి దయవలన ఇలా తమకు శుభాలు కలగడం ద్వారా కానుకలు సమర్పిస్తున్నట్టు బాలక్రిష్ణ దంపతులు వెల్లడించారు. కార్యక్రమంలో బాలక్రిష్ణ కుటుంబీకులు ప్రియదర్శిని, సత్యభవాని, మను, పద్మజ, నరేష్, న్యాయవాది సీర నాగ బూషణం, మందస వైస్ ఎంపిపి సీర ప్రసాద్, గొప్పిలి సర్పంచ్ పల్లి భానుచందర్, పాతపట్నం జెడ్పిటిసి లింగాల ఉషారాణి, పలాల ఎడి లింగాల మధుబాబు, ఎంపిటిసి కొండాల యరకయ్య, ఎస్ఎస్ మణుగు సర్పంచ్ కేళం కామేశ్వరరావు, పాతపట్నం సర్పంచ్ ప్రతినిధి శిర్ల జోగారావు, సిహెచ్‌సి డైరెక్టర్ కనకల కర్రెన్న, వార్డు మెంబర్ పోలుబోతు రామారావు, ఎంపిటిసి ప్రతినిధి పోలాకి నరేష్ తదితరులున్నారు.

# ఆదివాసీ వేడుకలు జరుపుకున్న టిడిపి క్యాడర్

**సీతంపేట, ఆగస్టు 9 ప్రభాతవార్త :**
ప్రపంచ ఆదివాసీ దినోత్సవం పురస్కరించుకొని సీతంపేట మండలం టిడిపి కార్యాలయంలో నియోజకవర్గ ఇన్‌చార్జి నిమ్మక జయక్రిష్ణ ఆధ్వర్యంలో ఘనంగా ఆదివాసీ దినోత్సవ వేడుకలు జరుపుకున్నారు. గిరిజన తల్లికి పూలమాలలు వేశారు. అనంతరం పలువురు గిరిజనులకు సన్మాన కార్యక్రమం చేపట్టారు. గిరిజనులు అన్నింటా ముందుండాలని, అన్ని రంగాల్లో రాణించాలని జయక్రిష్ణ ఆకాంక్షించారు. కార్యక్రమంలో సీతంపేట మండల నాయకులతో పాటు పాలకొండ మండల కార్యకర్తలు గిరిజనులు పాల్గొన్నారు.

# మంచినీటి సమస్య పరిష్కరించాలి



**సారవకోట, ఆగస్టు 9 ప్రభాతవార్త :**
సారవకోటకు పట్టి పీడిస్తున్న మంచి నీటి సమస్యను పరిష్కరించాలని సర్పంచ్ కోరుకుండ శంకర్‌బాబు కోరారు. మండల పరిషత్ సమావేశ భవనంలో మండల పరిషత్ అధ్యక్షులు చిన్నాల కూర్మినాయుడు అధ్యక్షతన సర్వసభ్య సమావేశం మంగళవారం జరిగింది. సారవకోటకు మంచినీటి సమస్యను పరిష్కరిస్తామని ఈ సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్యే ధర్మాన కృష్ణదాస్ హామీ ఇచ్చారు. బుడితి సిహెచ్‌సికి జనరేటర్ మంజూరు చేయించాలని వైద్యాధికారిణి సృజనకుమారి కోరారు. అలాగే రహదారికి విద్యుత్ దీపాలను ఏర్పాటు చేయాలని ఆమె అన్నారు. ఈ నెల 16వ తేదీ నుంచి నిర్వహించనున్న సామూహిక నట్టల నివారణ కార్యక్రమం వినియోగించుకోవాలని పశువైద్యాధికారి చల్ల కిషోర్ తెలిపారు. అలాగే ఆవులు, గేదెలు నిర్వహణ కోసం కల్పిస్తున్న రుణాల సౌకర్యాన్ని వినియోగించుకోవాలని ఆయన అన్నారు. చీడిపూడి హోమియో ఆసుపత్రికి వైద్యాధికారి పోస్టు ఖాళీగా ఉన్నందున ఈ పోస్టును భర్తీ చేయించాలని సర్పంచ్ ప్రతినిధి నిక్కు కృష్ణారావు అన్నారు. సారవకోట మండలానికి ఇళ్లు మంజూరు చేయించాలని పలువురు సర్పంచ్‌లు,పలువురు ఎంపిటిసిలు కోరారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే ధర్మాన కృష్ణదాసు, ఎంపిపి చిన్నాల కూర్మినాయుడు, డిసిసిబి చైర్మన్ కరిమి రాజేశ్వరరావు, ఎంపిడిఓ విశ్వేశ్వరరావు, తహాశీల్దార్ ప్రవల్లిక ప్రియ, ఎడి జయరాజు, ఎంఇఓ ఎం.వి.రమణ, పిఆర్ ఎఇ కోదండరావు, హౌసింగ్ డిఇ అప్పారావు, ఇతర శాఖల అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# గోతులమయమైన రావివలస రోడ్డు

## –చోద్యం చూస్తున్న అధికారులు



**సంతబొమ్మాళి, ఆగస్టు 9 ప్రభాతవార్త :**
సంతబొమ్మాళి మండలం పరిధిలోని వడ్డితాండ్ర–రావివలస రోడ్డు గోతులమయమైంది. నిత్యం ఈ రహదారి వెంబడి డివిజన్ కేంద్రం టెక్కలికి రాకపోకలు జరుగుతున్నాయి. అడుగుకో గుంటతో దర్శనం ఇస్తున్నాయి. ఈ రహదారి వెంబడి బస్సులు, ఆటోలు, మోటారు సైకిళ్ల నడుస్తుంటాయి. దాదాపు 9 గ్రామాల ప్రజలకు ఎంతో ప్రయోజనకారిగా అడుగుకు ఒక గుంత దర్శనం ఇస్తుంది. ఈ రహదారి కోసం గత ప్రభుత్వ హయాంలో నిధులు మంజూరైన కార్యరూపం దాల్చలేదు. దీని ఈ రోడ్డు మరింత పాడైంది. దీనికి తోడు ఇటీవల గ్యాస్ ఆథారిటీ ఇండియా వారు ఈ రహదారిపై పైపులు వేసి సక్రమంగా మట్టి కప్పలేదు. దీనితో నడవడానికి కూడా వీలు పడని దుస్థితి నెలకొంది. ఇంత జరిగిన సంబంధిత ఆర్అండ్‌బి శాఖ అధికారులకు చలనం లేకపోవడం విమర్శలకు తావిస్తుంది. నిత్యం రద్దీగా ఉండే ఈ రహదారిపై ప్రమాదాలు జరగక ముందే ప్రజాప్రతినిధులు, అధికారులు చొరవ చూపి మరమ్మతులు చేపట్టాలని ఈ ప్రాంతీయులు కోరుతున్నారు.

# గ్రామగ్రామాన హర్‌ఘర్ తిరంగా ర్యాలీలు : ఎపిఎం



**ఆమదాలవలస, ఆగస్టు 9 ప్రభాతవార్త :**
మన భారత 75వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఆగస్టు 15వ తేదీన ప్రతి ఇంటిపైన జాతీయ జెండా ఎగురవేయాలని, దాని కోసం అవగాహన కల్పించడానికి గ్రామ గ్రామాన ర్యాలీలు నిర్వహించాలని ఈ వేడుకలో కుటుంబ సభ్యులంతా పాల్గొని దేశభక్తిని చాటాలని వైఎస్సార్ క్రాంతిపథం అసిస్టెంట్ ప్రాజెక్ట్ మేనేజర్ పైడి కూర్మారావు పిలుపునిచ్చారు. మంగళవారం తోటాడ గ్రామ పంచాయతీలో ఆజాద్‌కా అమృత్ మహోత్సవ్ కార్యక్రమంలో భాగంగా హర్ ఘర్ తిరంగా ప్రతి ఇంటిపై త్రివర్ణపతాకం ఎగరాలని కోరుతూ మన జాతీయ జెండా త్రివర్ణ పతాకంతో ర్యాలీ నిర్వహించారు. ప్రతి ఇంటి మీద ప్రభుత్వ, ప్రైవేటు అన్ని రకాల కార్యాలయాలపై జెండా ఎగురవేసి జాతీయ భావాన్ని పెంపొందింపజేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో క్లస్టర్ కోఆర్డినేటర్లు రమణ, చంద్రరావుతో పాటు విఓఎ స్వప్న, గ్రామ సంఘం ప్రతినిధులు స్వయంశక్తి సంఘాల లీడర్లు తదితరులు పాల్గొన్నారు.

# స్వాతంత్ర్య సమరయోధులకు ఘన సన్మానం



**కోటబొమ్మాళి, ఆగస్టు 9 ప్రభాతవార్త :**
భారతదేశం స్వాతంత్ర్యం పొంది 75 వసంతాలు పూర్తయిన సందర్భంగా దేశమంతటా ఆజాద్‌కి అమృత్ మహోత్సవ్ వేడుకలు జరుపుకుంటున్నాం. దాంట్లో భాగంగా జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మన స్వాతంత్ర్య సంగ్రామంలో స్వాంత్ర్య సమరయోధులు పలువురిని ఎంపిడిఓ ఫణేంద్రకుమార్ ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా సన్మానించారు. ఈ మేరకు మండలంలోని కొత్తపేట గ్రామానికి చెందిన ప్రముఖ స్వాతంత్ర్య యోధుడు స్వర్గీయ వైశ్యరాజు నర్సింహరాజు సతీమణి కౌశల్యను చిట్టివలస గ్రామానికి చెందిన కరుకోల అమ్మాయి,కరుకోల లక్ష్మిని సన్మానించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఉప తహాశీల్దార్ ఆర్.మధు, కార్యదర్శి చాణక్య, భీమరాజు, ఆర్.శివారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# జేఈఈ మెయిన్స్‌లో ర్యాంకు సాధించిన మండల వాసి



**మెళియాపుట్టి, ఆగస్టు 9 ప్రభాతవార్త**
జేఈఈ మెయిన్స్‌లో మెళియాపుట్టి మండల వాసికి స్థానం కలిగింది. వివరాల్లోకి వెళితే మండలంలోని మాకన్నపల్లి గ్రామానికి చెందిన వాండాన మోహనరాజ్ ఆల్ ఇండియా ఓపెన్ కేటగిరిలో 6885వ ర్యాంకు సాధించి సత్తా చాటాడు. సోమవారం విడుదల చేసిన జేఈఈ మెయిన్స్‌లో 6885వ ర్యాంకుతో పాటు ఓబిసి కేటగిరిలో 1416వ ర్యాంకును సాధించాడు. అయితే తండ్రి వండనా జోగారావు హైదరాబాద్‌కి వలస కూలీగా వెళ్లి పనులు చేసుకుంటున్నారు. పదవ తరగతిని విశాఖపట్నంలోని చైతన్యలో, ఇంటర్‌ను విశాఖపట్నంలోని నారాయణలో చదివించినట్లు పేర్కొన్నారు. తమ కుమారుడు మంచి ర్యాంకు సాధించినందుకు సంతోషాన్ని వ్యక్తపరిచారు. గ్రామస్తులు మోహన్‌రాజ్‌కు అభినందనలు తెలిపారు.

# ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మంజూరు



**కొత్తూరు, ఆగస్టు 9 ప్రభాతవార్త :**
మండలంలోని వంశధార నిర్వాసిత గ్రామాలైన మెట్టూరు బిట్ 1, 2 మరియు బిట్ 3 పంచాయతీలకు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మంజూరైనట్లు సోమవారం సాయంకాలం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో స్థానిక వైకాపా నేతలు విలేకర్లుకు తెలిపారు. ఈ మేరకు నేతలంతా మాట్లాడుతూ వంశధార గ్రామాల ప్రజల ఆరోగ్యం దృష్ట్యా ఇది వరకుస్థానిక ఎమ్మెల్యే రెడ్డి శాంతి దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిపారు. ఈ విషయం పట్ల ఎమ్మెల్యే రెడ్డిశాంతి చూపించిన చొరవ కారణంగానే ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మంజూరైనట్లు తెలిపారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మంజూరైన సందర్భంగా ఆయా పంచాయతీల ప్రజల వైకాపా నేతలు, రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డికి, స్థానిక ఎమ్మెల్యే రెడ్డి శాతికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో మండల వైకాపా కన్వీనర్ సారిపల్లి ప్రసాదరావు, ఎఎంసి చైర్మన్ ప్రతినిధి గోగుల వరప్రసాద్‌నాయుడు, కొత్తూరు జెడ్పీటిసి ప్రతినిధి కామక త్రినాధరావు, కొత్తూరు సర్పంచ్ ప్రతినిధి పడాల లక్ష్మణరావు, పారాపురం ఎంపిటిసి వి.లక్ష్మినారాయణ, కొత్తూరు 2 ఎంపిటిసి ప్రతినిధి గండివలస ఆనందరావు, పిఎసిఎస్ డైరెక్టర్ కె.నూకరాజు, వైకాపా నేతలు తోట కిరణ్‌కుమార్, సారిపల్లి తిరుపతిరావు, ఎల్.తిరుపతిరావు తదితరులు పాల్గొన్నారు.

# పడుకుని లేచేసరికి ఆర్టీసీ బస్సు మాయం



**రాజాం, ఆగస్టు 9 ప్రభాతవార్త :**
విజయనగరం జిల్లాలో అనూహ్య సంఘటన చోటు చేసుకుంది. వంగర గ్రామంలో ఆర్టీసీ బస్సు మాయం కావడం కలకలం రేపింది. అయితే కొంత సేపటికే దాని ఆచూకీ లభ్యం కావడంతో అంతా ఊపిరి పీల్చుకున్నారు. పాలకొండ డిపోకు చెందిన ఆర్టీసీ బస్సును నిన్న రాత్రి వంగర గ్రామంలో సిబ్బంది నిలిపి అక్కడే నిద్రపోయారు. తెల్లవారి లేచి చూసేసరికి బస్సు మాయమైపోయింది. బస్సును ఎత్తుకెళ్లారంటూ ఆర్టీసీ డ్రైవర్ వంగర పోలీసులకు ఫిర్యాదు చేశారు. మీసాల దోలపేట వద్ద ఆర్టీసీని పోలీసులు గుర్తించారు. బస్సును గుర్తించామని డిపో మేనేజర్, సిఐ ధృవీకరించడంతో ఆర్టీసీ డ్రైవర్, కండక్టర్ ఊపిరి పీల్చుకున్నారు. అయితే బస్సును దొంగిలించిన ఆగంతకుడు మాత్రం పట్టుబడలేదు. అతను పరారీలో ఉన్నాడని పోలీసులు చెప్పారు. అతని కోసం వెతుకుతున్నామని, అందుకోసం సిసి టీవీ కెమెరాలు పరిశీలిస్తున్నామని పోలీసులు చెప్పారు.


శ్రీకాకుళం వార్త 25
బుధవారం 10 ఆగస్టు 2022


# గిరిజనులు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలి

## – జిల్లా పరిషత్ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు
## – సీతంపేటలో ఘనంగా ప్రపంచ ఆదివాసీ దినోత్సవం
## – గిరిజన సాంప్రదాయ నృత్యాల్లో పాల్గొన్న ఎంఎల్‌ఎ, కలెక్టర్లు



**సీతంపేట/పాలకొండ, ఆగస్టు 9 ప్రభాతవార్త :**
గిరిజనులు విద్య, వైద్యంతో పాటు అన్ని రంగాల్లో ముందుండి అభివృద్ధి చెందాలన్నది ముఖ్యమంత్రి వైస్ జగన్మోహనరెడ్డి ముఖ్య ఉద్దేశ్యమని విజయనగరం జిల్లా పరిషత్ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు పేర్కొన్నారు. మంగళవారం పార్వతీపురం మన్యం జిల్లా సీతంపేట మండలంలో ఎంఎల్‌ఎ విశ్వాసరాయి కళావతి అధ్యక్షతన జరిగిన ప్రపంచ ఆదివాసీ దినోత్సవ వేడుకల్లో ప్రత్యేక అతిథిగా హాజరైన జిల్లా పరిషత్ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు మాట్లాడారు. గిరిజనులకు అభివృద్ధి ఫలాలు అందాలని ముఖ్యమంత్రి ఎంతో తాపత్రయపడుతున్నారన్నారు. గిరిజన ఉత్పత్తులకు మార్కెటింగ్‌కు సహకరిస్తామని తెలిపారు. పార్వతీపురం, విజయనగరం, బొబ్బిలిలో భవనాలు నిర్మించి గిరిజన ఉత్పత్తులను అందరికి అందుబాటులోకి వచ్చేలా చూస్తానని హామీనిచ్చారు. గిరిజనాభివృద్ధికోసం ముఖ్యమంత్రి సీతంపేటలో సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్, పార్వతీపురంలో మల్టీస్పెషాలిటీ ఆసుపత్రిని మంజూరు చేసి గిరిజనులకు అత్యాధునిక వైద్యం అందించేందుకు చర్యలు చేపట్టారన్నారు. ఎంఎల్‌ఎ విశ్వాసరాయి కళావతి మాట్లాడుతూ గిరిజన మహిళలు అభ్యున్నతి సాధించాలన్నారు. మహిళా వికాసానికి ముఖ్యమంత్రి జగన్‌మోహనరెడ్డి ఎన్నో కార్యక్రమాలు చేపట్టారని చెప్పారు. గిరిజనులు అన్ని రంగాల్లో ముందడగు వేయాలని, ఆదివాసీ మహిళ అయిన ద్రౌపది ముర్ము రాష్ట్రపతిగా బాధ్యతలు చేపట్టి ఎంతో ఆదర్శంగా నిలిచారని, ఆమె బాటలో గిరిజనులు నడవాలని ఆకాంక్షించారు. ఎంఎల్‌ఎసి పాలవలస విక్రాంత్ మాట్లాడుతూ సూపర్ 60, టెట్‌కోచింగ్ ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. ఆర్ఒఎఫ్ఆర్ ఒక గొప్ప కార్యక్రమమని, గిరిజన కుటుంబాలకు మంచి ప్రయోజనకరమన్నారు. గిరిజన పంటలకు మార్కెటింగ్ అవకాశాలు కల్పించాలని ఆయన కోరారు. అలాగే పాతపట్నం, రాజాం ఎంఎల్ఎలు రెడ్డి శాంతి, కంబాల జోగులు మాట్లాడుతూ ఆదివాసీ అంటే మంచి మనసు, పవిత్రం, స్నేహం, నమ్మకం, భరోసా అన్నారు. ముఖ్యమంత్రికి ఆదివాసీలంటే ఎంతో అభిమానమని, అటవీ భూమి హక్కులు కల్పించారన్నారు. 1.35 కుటుంబాలకు 2.50 లక్షల ఎకరాలు పంపిణీ చేశారని తెలిపారు. పార్వతీపురం మన్యం జిల్లా కలెక్టర్ నిశాంత్‌కుమార్ మాట్లాడుతూ కొత్త జిల్లాల ఏర్పాటుతో గిరిజన ప్రాంత రూపురేఖలు మారుతున్నాయన్నారు. గిరిజన ప్రాంతాల్లో ఐటి, టెలికాం రంగాలను అభివృద్ధి చేసేందుకు చర్యలు చేపట్టడం జరిగిందని తెలిపారు. జిల్లాలో 95 టవర్లు రానున్నాయని పేర్కొన్నారు. వైద్యరంగంలో మౌళిక సదుపాయాలు కల్పించడం కోసం 159 కోట్లు ప్రభుత్వం విడుదల చేయడం జరుగుతుందని ఆయన వివరించారు. వైద్యఆరోగ్యశాఖలో ఎప్పుడు వచ్చిన ఉద్యోగ ఖాళీలను అప్పుడే భర్తీ చేసేందుకు ప్రభుత్వం ఉత్తర్వుల జారీచేసిందన్నారు. గిరిజన ప్రాంతంలో 150 కోట్లతో రహదారి పనులు జరుగుతున్నాయని ఈ సందర్భంగా కలెక్టర్ తెలిపారు. అలాగే మొదటి విడతలో 486 పాఠశాలల్లో 11 వందల కోట్లుతో పనులు చేపట్టడం జరిగిందన్నారు. విద్యార్థులు బాగా చదివి ప్రయోజకులు కావాలని ఆయన ఆకాంక్షించారు. పిఒ బి.నవ్య మాట్లాడుతూ 20 సబ్ ప్లాన్ మండలాల్లో 35 వేల మందికి కొండపోడు పట్టాలు జారీ చేశామన్నారు. అలాగే గిరిజన ఉత్పత్తులను ప్యాకింగ్, బ్రాండింగ్ చేసేందుకు సంబంధిత సంస్థద్వారా ఒప్పందం పొందడం జరిగిందని, దీనికి 50 లక్షల రూపాయలు వెచ్చించనున్నామని తెలిపారు. అలాగే అనాసపంటకు మార్కెటింగ్ కల్పించేందుకు 5 కోట్లతో కేంద్ర ప్రభుత్వంకు ప్రతిపాదనలు పంపామని పేర్కొన్నారు. తొలుత వేడుకలకు హాజరైన అతిధులకు గిరిజన సంప్రదాయాల మేరకు ఆహ్వానం పలికారు. పాలకొండ ఎంఎల్‌ఎ విశ్వాసరాయి కళావతి, జిల్లా కలెక్టర్ నిశాంత్‌కుమార్, ఐటిడిఎ ప్రాజెక్టు అధికారి డాక్టర్ బి.నవ్య సవర నృత్యంలో పాల్గొని ఉత్సాహపరిచారు. ఈ ఆదివాసీ మహోత్సవంలో పర్యాటక, ఉద్యాన, గృహ నిర్మాణశాఖ, ఐకెపి, జిసిసి తదితర శాఖలు పలు ప్రధర్శనులు ఏర్పాటు చేశాయి. పర్యాటక శాఖ గిరిజన సంప్రదాయం ఆచారాలు తెలిపే విధంగా ఏర్పాటు చేసిన ప్రదర్శన ఎంతో ఆకట్టుకుంది. ఐటిడిఎ పిఒ నవ్య గిరిజన సాంద్రాయంలో అలంకరణ చేసుకోవడం విశేషం. కార్యక్రమంలో పాలకొండ ఆర్‌డిఓ కె.హేమలత, గిరిజన సంక్షేమ ఇంజనీరింగ్ అధికారి జి.మురళి, జిల్లా ఉద్యానవనశాఖ అధికారి కెఎస్ఎన్.రెడ్డి, పర్యాటక అధికారి ఎన్.నారాయణరావు, గృహనిర్మాణశాఖ ఇఇ రమేష్, గిరిజన సంఘ నేతలు బిడ్డిక తేజేశ్వరరావు, ఆరిక మన్మధరావు, కె.కాంతారావు, జెడ్పిటిసి సవర లక్ష్మి, జెడ్పి కోఆప్షన్ సభ్యులు నవర లక్ష్మి, ఎఎంసి చైర్మన్ హెచ్.మోహనరావు, ఎంపిపి బి.ఆదినారాయణ, మండల ఉపాధ్యక్షులు కె.సరస్వతి తదితరులున్నారు.

# చదువు మాత్రమే మన జీవితాన్ని మార్చుతుంది



## – మంత్రి అప్పలరాజు

**పలాస, ఆగస్టు 9 ప్రభాతవార్త :**
పలాసలో మంగళవారం జరిగిన ప్రపంచ ఆదివాసీ దినోత్సవ వేడుకల్లో మంత్రి సీదిరి అప్పలరాజు పాల్గొని ముందుగా ఆదివాసీ హక్కుల కోసం పోరాడిన యోధులకు ఘన నివాళులు అర్పించి ఆదివాసీ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం ఆదివాసీ విద్యార్థులచే ఏర్పాటు చేసిన గిరిజన సాంప్రదాయ నృత్యాలను తిలకించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ చదువు ఒక్కటే మనిషిని ఉన్నతమైన స్థాయిలో ఉంచుతుందని, చదువుకోవడం వలనే నేను మీ ముందు ఒక డాక్టర్‌గా, ఒక ఎమ్మెల్యేగా, ఒక మినిస్టర్‌గా ఉన్నానని అందుకే చదువు మనిషి జీవితానికి ఒక ఉన్నత స్థానాన్ని కల్పిస్తుందని, అందుకే ప్రతి ఒక్కరూ చుదువుకుని ఉన్నతిని పొందాలని మంత్రి విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో మంత్రితో పాటు పలాస మున్సిపల్ చైర్మన్ బల్ల గిరిబాబు, జెడ్పీటిసి సవర చంద్రమ్మ, జగన్నాయకులు మాస్టారు, ఆదివాసీ వికాస్‌పరిషత్ సభ్యులు, వైస్ చైర్మన్ మీసాల సురేష్‌బాబు, మందస మండలం ఎంపిపి డొక్కరి దానయ్య, గిరిజన పెద్దలు, యువత, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# డిల్లీరావు కుటుంబానికి అన్నపూర్ణ అమృతహస్తం



**కవిటి,ఆగష్టు 9ప్రభాతవార్త :**
మండలం బల్లిపుట్టుగ గ్రామానికి చెందిన జన్ని డిల్లీరావు కొద్దిరోజుల క్రితం కిడ్నీ వ్యాధితో మృదిచెందాడు. డిల్లీరావుకు బార్య బాసంతితోపాటు ఆరేళ్ళలోపు ముగ్గురు చిన్నారులు.దీంతో ఆమె దాతలను ఆశ్రయించింది.ఈమేరకు మంగళవారంనాడు కుసుంపురం గ్రామానికి చెందిన మాతృమూర్తి సేవా సంస్థ స్పందించి ఆ కుటుంబానికి నెలకు సరిపడే నిత్యావసర సరుకులుతోపాటు 7వేల రూపాయిల ఆర్థిక సహకారం అందించింది.ఈ కార్యక్రమములో సురేస్,కూర్మారావు, చలపతి, ఆశిష్, కుమార్, గ్రామయువత,పెద్దలు పాల్గొన్నారు.

విజయనగరం వార్త

25

బుధవారం, 10 ఆగస్టు 2022 పార్వతీపురం మన్యం

## ఘనంగా ప్రపంచ ఆదివాసీ దినోత్సవ వేడుకలు



**పార్వతీపురం, ఆగస్టు 9 ప్రభాతవార్త :** ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ ఫలాలు ప్రతి గిరిజనుడికి అందించాలన్నదే ప్రభుత్వ ధ్యేయమని ఎమ్మెల్యే అలజంగి జోగారావు మంగళవారం ప్రపంచ ఆదివాసీ దినోత్సవ సందర్భంగా వేడుకలను పార్వతీపురంలో ఘనంగా నిర్వహించారు. స్థానిక ఐటిడిఎ కార్యాలయంలో ప్రాజెక్టు అధికారి, సంయుక్త కలెక్టర ఆద్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే అలజంగి జోగారావు ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ గిరిజనుల సంక్షేమానికి ప్రభుత్వం ఏడువేల కోట్ల రూపాయలు ఖర్చు చేసినట్లు తెలిపారు. లక్ష యాభై వేల ఎకరాలకు పోడు పట్టాలు అందజేశారన్నారు. రెండు వేల ఎకరాలలో జీడితోటలు పెంచుకుని ఆదాయం పొందుతున్నారన్నారు. అంతేకాకుండా పోడు పట్టాలు అందించిన రైతులకు రైతుభరోసా అందిస్తున్నామన్నారు. గిరిజన ప్రాంత అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని ఇందుకు అనేక కార్యక్రమాలు చేస్తున్నట్లు తెలిపారు. అరుకులో మెడికల కాలేజి, సాలూరులో గిరిజన కళాశాల, పార్వతీపురంలో సూపర్‌స్పెషాలిటీ ఆసుపత్రి, 150 కోట్లతో గిరిజన ఇంజనీరింగ్ కాలేజి ఏర్పాట్లు తెలిపారు. గిరిజనునికి ఉప ముఖ్యమంత్రి ఇచ్చిన ఘనత ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డిదేనన్నారు. మాతృత్వ, శిశుమరణాలు లేకుండా చేసేందుకు గిరిజనులలో రక్తహీనత నిరోధానికి, ఆసుపత్రులలో ప్రసవాలు చేయించడం పౌష్టికాహారం పంపిణీ కార్యక్రమాలు ప్రభుతం చేస్తుందన్నారు. పది ఎకరాలవరకు పోడుభూమి హక్కులు, రైతులకు రైతుభరోసా, చేయూత, పెన్షన్లు తదితర సంక్షేమ పంపిణీ కార్యక్రమాలు ఎటువంటి అవినీతికి తావులేకుండా నేరుగా బ్యాంకు ఖాతాలకు జమ చేయడం జరుగుతుందన్నారు. గ్రామాలలో విద్య,వైద్య, వ్యవసాయ రంగాల ద్వారా సేవలు అందించుటకు కావాల్సిన సదుపాయాలు కల్పించుటకు నాడు-నేడు పథకం ద్వారా భవనాలు నిర్మాణం చేపట్టినట్లు తెలిపారు. విద్యార్థులకు అమ్మఒడి, విద్యాకానుక, విద్యాదీవెన, వసతి దీవెన పథకాలు ద్వారా మంచి విద్యావకాశలు కల్పించినట్లు తెలిపారు. రోడ్లు, మంచినీరు వసతి సౌకర్యాలు కల్పిస్తున్నట్లు తెలిపారు. సోమవారం ఐటిడిఎలో గిరిజనులకు స్పందన కార్యక్రమం గతంలో మాదిరిగానే అన్ని సౌకర్యాలతో ఏర్పాటు చేయాలని సూచించారు. జాయింట్ కలెక్టర్, ప్రాజెక్టు అధికారి ఒ ఆనంద్ మాట్లాడుతూ ఏడు వేల భాషలు, అయిదు వేల సంస్కృతులు గల ఆదివాసీలు దేశ జనాభాలో అయిదు శాతం ఉన్నప్పటికీ పేదరికంలో మాత్రం పదిహేనుశాతం ఉన్నారన్నారు. వారి అభివృద్ధికి ప్రభుత్వం అనేక పథకాలు అమలు చేస్తున్నదని, విద్య, ఆరోగ్యసేవలు అందించుటకు ప్రత్యేక దృషి తీసుకుంటున్నట్లు తెలిపారు. పార్వతీపురం ప్రాజెక్టు పరిధిలో 65 ప్రాథమిక పాఠశాలలు, 23 గురుకుల పాఠశాలలు, 13 పోస్టు మెట్రిక్ హాస్టలు ఉన్నాయని గత సంవత్సరం పదోతరగతి విద్యార్థులు 88 శాతం ఉత్తీర్ణత సాదించినట్లు తెలిపారు. భద్రగిరి జూనియర్ కళాశాలకు చెందిన విద్యార్థులకు జాతీయ స్థాయి ప్రవేశ పరీక్షలలో మంచి ర్యాంకులు సాదించిన జోగింపేట కళాశాలకు చెందిన విద్యార్థులకు, జాతీయ స్థాయి ప్రవేశ పరీక్షలలో మంచి ర్యాంకులు సాధించి జోగింపేట కళాశాలకు చెందిన విద్యార్థులను ఘనంగా సత్కరించారు. నూరుశాతం ఫలితాలు సాదించిన పాఠశాలల ఉపాధ్యాయులు టిక్కాబ పాఠశాల ప్రదానోపాధ్యాయులు బి.శ్రీనివాసరావు, లంకజోడు ప్రదానోపాధ్యాయులు బి.గిరిజారాణిలను అబినందిస్తూ సత్కరించారు. ఈ కార్యక్రమంలో ముందుగా దుర్గాదేవి ఆలయం నుంచి ఐటిడిఎ కార్యాలయం వరకు సాంప్రదాయ వాయిద్యాలతో ఊరేగింపు నిర్వహించి, గిరిదేవత విగ్రహానికి పూలమాలలు వేసి పూజలు చేశారు. గిరిజన సంఘాల నాయకులు మంచాల పారమ్మ, పల్ల సురేష్, చుక్క సీతారాం, పాలక రంజిత్, పాలవలస భగవాన్ గిరిజన సమస్యలను వివరించి వాటిని పరిరక్షించాల్సిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో గిరిజన సంఘాల నాయకులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ చైర్‌పర్సన బోను గౌరీశవరి, గిరిజన సంఘ నాయకులు, గిరిజనులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ధింసా నృత్యం చేసిన సంధ్యారాణి



**సాలూరు, ఆగస్టు 9 ప్రభాతవార్త :** ప్రపంచ ఆదివాసీ దినోత్సవం సందర్భంగా టిడిపి నియోజకవర్గ ఇన్‌చార్జి పొలిట్‌బ్యూరో సభ్యురాలు జి.సంధ్యారాణి గిరిజన మహిళలతో కలిసి ధింసా నృత్యం చేశారు. మంగళవారం ఉదయం సంధ్యారాణి ఆధ్వర్యంలో ఆమె నివాసం వద్ద ఆదివాసీ దినోత్సవం పార్టీ శ్రేణులతో కలిసి ఘనంగా నిర్వహించారు. ఈ ఉత్సవానికి నియోజకవర్గ గిరిజనులు పెద్దఎత్తున పాల్గొన్నారు. అందులో భాగంగా గిరిజన మహిళతో ఆమె నృత్యం చేసి వారితో తన ఆనందానిన పంచుకున్నారు. అనంతరం అక్కడ ఏర్పాటు చేసిన సభలో మాట్లాడుతూ ప్రపంచ ఆదివాసీ దినోత్సవంలో పాల్గొన్న అందరికీ కృతజ్ఞతలు తెలియజేశారు. టిడిపి నాయకులు భంజ్‌దేవ్, హర్ష, సతీష్, రమణ, వేణు మండల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## బాధితులకు నష్టపరిహారానికి కృషి



**వేపాడ, ఆగస్టు 9 ప్రభాతవార్త :** విద్యుదాఘాతానికి గురై మృతి చెందిన వారి కుటుంబానికి ప్రభుత్వపరంగా నష్టపరిహారం అందించి ఆదుకుంటామని ఎస్.కోట ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు హామీ ఇచ్చారు. మండలంలోని నల్లబిల్లి రెవెన్యూ పరిధి వావిలపాడు జంక్షన్ సమీపంలో విద్యుత్ షాక్‌తో సోమవారం కరక సత్యనారాయణ, కరక సింహాచలం మృతి చెందిన విషయం తెలిసిందే. ఆ మేరకు బాధిత కుటుంబాన్ని మంగళవారం స్థానిక ఎమ్మెల్యే శ్రీనివాసరావు, పలువురు వైసిపి నాయకులు పరామర్శించి ఓదార్చారు. మృతుడి భార్య వీరలక్ష్మి, కుమార్తె పావని, మిగిలిన కుటుంబ సభ్యులను కలిసి ఎమ్మెల్యే విచారం వ్యక్తం చేశారు. విద్యుత్‌శాఖ నుంచి రావివలస నష్టపరిహారాన్ని వీలైనంత త్వరగా అందేలా కృషి చేస్తానని, ఏ కష్టమొచ్చినా బాధిత కుటుంబానికి అండగా నిలుస్తామని ఎమ్మెల్యే భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట మండల పార్టీ అద్యక్షులు ముమ్ములూరి జగ్గిబాబు, బి.సి సెల్ జిల్లా అద్యక్షులు మెరపల సత్యనారాయణ, గ్రామ సర్పంచ్ దంపతులు బీల రాజేశ్వరి, సతీష్, వైసిపి నాయకులు గోగాడ జగన్నాథనాయుడు, ఈర్లె సన్యాసినాయుడు, పిఎసిఎస్ మాజీ అద్యక్షులు గండి శ్రీరామ్మూర్తి, రావాడ వెంకటరావు, రుద్ర వెంకటరావు తదితరులు పాల్గొన్నారు.

## టీచర్లకు పిఎఫ్ రుణాలను వెంటనే చెల్లించాలి



**కురుపాం, ఆగస్టు 9 ప్రభాతవార్త :** విద్యాశాఖలో పనిచేస్తున్న ఉపాధ్యాయులకు ప్రావిడెంట్‌ఫండ్ రుణాలను వెంటనే చెల్లించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ఆంధ్రప్రదేశ్ ఎస్.సి, ఎస్టి ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర అద్యక్షుడు సామల సింహాచలం ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. మంగళవారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ ఉపాధ్యాయులు తమ జీతం నుంచి ప్రతి నెల కొంత మొత్తాన్ని పొదుపు చేసుకుంటారని, అలా దాచుకున్న సొమ్మును తమ అవసరాల నిమిత్తం రుణాలు, పార్ట్‌ఫైనల్ పేమెంట్ కోసం వినియోగించుకోవడం జరుగుతుందన్నారు. అయితే ఇటీవల కాలంలో ప్రావిడెంట్ ఫండ్ రుణాల కోసం ఆప్లయి చేసిన టీచర్లకు పిఎఫ్ సొమ్ము చెల్లించడంలో తీవ్ర జాప్యం జరుగుతోందన్నారు. పి.ఎఫ్ రుణాలు, పార్ట్ ఫైనల్‌గా డబ్బులు తీసుకునేందుకు దరఖాస్తు చేసి నెలలు గడుస్తున్నా మంజూరు కాక పోవడంతో తమ పిల్లల చదువులకు, వివాహ శుభకార్యాలకు ఇబ్బందులు ఎదుర్కొంటు న్నారని సామల ఆవేదన వ్యక్తం చేశారు. పి.ఎఫ్ అకౌంట్‌లో ఉండే సొమ్ముకు భద్రత ఉంటుందని బావించే ఉద్యోగ ఉపాధ్యాయులకు రుణాలు మంజూరులో తీవ్ర జాప్యం జరుగుతుండటంతో ఆందోళన చెందుతున్నారన్నారు. కాబట్టి రాష్ర ప్రభుత్వం ఈ సమస్యపై సత్వరం స్పందించి జిపిఎఫ్ రుణాలను త్వరితగతిన చెల్లించేందుకు చర్యలు తీసుకోవాలని ఎస్.సి, ఎస్.టి ఉపాధ్యాయ సంఘం పక్షాన సామల కోరారు.

## గొర్రెల మందపై పంజా విసిరిన పులి!



**మెంటాడ, ఆగస్టు 9 ప్రభాతవార్త :** మండలంలోని జయతి పంచాయతీ పరిధిలో గల బిరసాడవలస గ్రామ సమీపంలో సోమవారం అర్థరాత్రి గొర్రెల మందపై పులి దాడి జరిపింది. ఈ ఘటనలో ఒక గొర్రె మృతి చెందినట్లు మూడు గొర్రెలకు గాయాలైనట్లు ఒక గొర్రె కనిపించకుండా పోవడంపై పులి దాడిలో బాగమేనని అక్కడ గొర్రెల కాపర్లు వాపోతున్నారు. విషయం తెలుసుకున్న ఆంద్ర అటవీరేంజ్ పరిధిలో అటవీశాఖ అధికారులు సిబ్బంది అక్కడికి చేరుకుని మంగళశారం విచారణ చేపట్టారు అటవీశాఖ అధికారులు సిబ్బంది బిరసాడవలస గ్రామస్తులు గ్రామ సమీపంలో జరుగుతున్న గ్రీన్‌ఫీల్డ్ జాతీయ రహదారి సమీపంలో పులి కాలి ముద్రలను గుర్తించారు. ఈ సందర్భంగా ఫారెస్టు అదికారులు గొర్రెల మృతదేహాన్ని గొర్రెల గాయాలను పరిశీలించి ఇది పులి దాడేనని దృవీకరించారు. పులి గొర్రెల మందపై దాడి చేయడం ప్రజలలో ఆందోళన కలిగించడంతో భయం గుప్పెట్లో ప్రజలు బిక్కుబిక్కుమంటూ గడుపుతున్నారు. ఈ సందర్భంగా బిరసాడ వలస జయతి గ్రామాలతో పాలు పరిసర గ్రామ ప్రజలు ఒంటరిగా బయటకు వెళ్ళవద్దని గుంపులుగా మాత్రమే అవసరమైతే బయటికి వెళ్ళాలని మండల అధికారులు ఫారెస్టు అధికారులు తెలియజేశారు. గ్రామ పెద్దలకు ప్రజలకు తెలిసే విధంగా దండోరా వేయించి ప్రజలను అప్రమత్తం చేయాలని మండల స్థాయి అధికారులకు పలు సూచనలు చేశారు.

## కృత్రిమ అవయవాలు పంపిణీ



**కొత్తవలస, ఆగస్టు 9 ప్రభాతవార్త :** శ్రీగురుదేవాచారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో కృత్రిమ అవయవాలు పంపిణీ కార్యక్రమాలు జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా నాగార్జుసాగర్ మాజీ విసి, హస్యబ్రహ్మ శంకర్‌నారాయణ, శశిధరలు విచ్చేశారు. ముందుగా ట్రస్టును, హాస్పటల్ భవనాన్ని సందర్శించారు. ట్రస్టు, హాస్పిటల్ కోసం చైర్మన్ చేస్తున్న ఉచిత సేవలను కొనియాడారు. బాలమోహన్ మాట్లాడుతూ ప్రజల కోసం చేస్తున్న కృషిని సేవలకు చైర్మన్ రాపర్తి జగదీష్ కుమార్‌ని అబినందించారు. ఇలాంటి సేవలు మరెన్నో కొనసాగించాలని ఎటువంటి సహాయం కావాలన్న తమవంతు సహాయం చేస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పది మంది దివ్యాంగులకు కృత్రికాళ్లు, చేతులు, చెవిటి మిషన్లు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ట్రస్టు చైర్మన్ రాపర్తి జగదీష్‌కుమార్, ట్రస్టు వైస్ చైర్మన్ డాక్టర్ పణీంద్ర, ట్రస్టు సభ్యులు పాల్గొన్నారు.

## పాలక వర్గ ప్రయోజనాల కోసమే విద్యా రంగంలో మార్పులు



**బొబ్బిలి ఆగస్టు9 ప్రభాతవార్త :** పాలకవర్గ ప్రయోజనాల కోసమే విద్యారంగంలో మార్పులు తీసుకొస్తున్నారని యూటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు వెంకటేశ్వరరావు అన్నారు. స్థానిక ఎస్ఎస్ఎస్ డిగ్రీ కళాశాలలో మంగళవారం 75 ఏళ్ళ స్వాతంత్ర్య చరిత్రలో లౌకిక విద్యారంగం సవాళ్లు ఆంశంపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచ జ్ఞానాన్ని, నైపుణ్యాన్ని అందించేది విద్య అని, తారతమ్యం లేకుండా అందరికి సమాన విద్యనందంచాలన్నారు. కులమతాలకు అతీతంగా విద్యనందించాలని కోరారు. విద్యారంగానికి నిధులు కేటాయింలేదని విమర్శించారు. 1986 నుంచి నూతన విద్యవిధానాన్ని అమలు చేసి విద్యారంగాన్ని నాశనం చేసారన్నారు. కాంగ్రెస్‌పార్టీ హయాంలో నూత విధ్యావిధానం అమలు చేస్తే, బీజేపీ హయాంలో జాతీయ విద్యావిధానం అమలు చేస్తున్నారన్నారు. విద్యను వ్యాపార మైయంగా మార్చేస్తూన్నారన్నారు. భిన్నత్వంలో ఏకత్వాన్నిని ధ్వంశం చేసే పనిలో బీజేపి కుట్ర పన్నుతుందని ఆరోపించారు. కరోనా కాలంలో ప్రజలను కాపాడకుండా విద్యుత్ చట్ట సంస్కరణలు తీసుకువచ్చారని ఆరోపించారు. విద్యారంగ పరిరక్షణకు పోరాటం చేయాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు కె.విజయ గౌరి, కార్యదర్శి మురళీమోహనరావు తదితరులు పాల్గొన్నారు.

## నల్లం అప్పారావుకు టిడిపి నేత రవిశేఖర్ పరామర్శ



**నెల్లిమర్ల,ఆగస్టు 9 ప్రభాతవార్త :** మండలంలోని మదుపాడ గ్రామ సర్పంచ్, టిడిపి సీనియర్ నాయకుడు నల్లం అప్పారావును, ఆయన కుమారుడు, తెలుగుయువత మండల కమిటి అధ్యక్షుడు నల్లం శ్రీనివాసరావును పార్టీ నాయకులు పరామర్శ చేశారు. అప్పారావు అల్లుడు సింహాచలం ఇటీవల మరణించిన దరిమిలా పార్టీ సీనియర్ నాయకుడు సువ్వాడ రవిశేఖర్‌తో పాటు పార్టీ జిల్లా కార్యదర్శి లెంక అప్పలనాయుడు, యువ నాయకుడు అట్టాడ శ్రీధర్ (బుజ్జి), నెల్లిమర్ల నగర పంచాయితీ కార్యదర్శి అవనాపు సత్యనారాయణ తదితరులు మదుపాడ వెళ్లి అప్పారావు, శ్రీనివాసరావులతో మాట్లాడారు. సింహాచలం మృతికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. ఆయన మృతి పట్ల తమ ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. మనో ధైర్యంతో ఉండాలని సూచించారు.

## గిరిజనుల అభ్యున్నతికి పాటుపడాలి



**విజయనగరం కలెక్టరేట్, ఆగస్టు 9 ప్రభాతవార్త :** గిరిజనుల ఆచార సాంప్రదాయాలు, ఆహారపు అలవాట్లు, వస్త్రధారణ,వారి సమస్యలపై చర్చలు జరిపి అవగాహనా కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా వారి అభ్యున్నతికి బాటలు పడతాయని ఆచార్య ప్రసన్నశ్రీ అన్నారు. మంగళవారం స్థానిక గిరిజన కేంద్రీయ విశ్వవిద్యాలయంలో ప్రపంచ ఆదివాసీ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా నారీశక్తి పురస్కార గ్రహీత,ఆచార్య ప్రసన్నశ్రీ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఐక్యరాజ్యసమితి,అనేక దేశాల ప్రభుత్వ సంస్థలు,గిరిజన సంస్థలు ఈ రోజున సామూహిక వేడుకలను నిర్వహిస్తాయని తద్వారా గిరిజనుల సాంప్రదాయాలు, వారి జీవన స్థితిగతులను అవగాహన చేసుకునే అవకాశం ఏర్పడుతేందన్నారు. గిరిజన యూనివర్శిటీ విసి.ఆచార్య కట్టమణి మాట్లాడుతూ 90కి పైగా దేశాలలో 37కోట్ల వరకు గిరిజన జనాభా నివశిస్తోందని దాదాపు 5000వరకు విభిన్న గిరిజన తెగలు ఉన్నాయన్నారు. గిరిజన ప్రజల ఉనికిని,సంస్కృతిని కాపాడాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, అధ్యాపకులు, బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.

## పేదలకు చేసే సేవలు చిరస్మరణీయం..!



**విజయనగరం కలెక్టరేట్, ఆగస్టు 9 ప్రభాతవార్త :** పేద ప్రజలకు చేసే సేవలు చిరస్థాయిగా నిలుస్తాయని ఎమ్మెల్యే కోలగట్ల వీరభద్రస్వామి అన్నారు. దివంగత మాజీ కౌన్సిలర్ పిళ్లా వేణు జ్ఞాపకార్థం మంగళవారం మిమ్స్ వైద్య కళాశాల సహకారంతో ఉచిత వైద్యశిబిరాన్ని నిర్వహించారు. శిబిరాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే స్వామి మాట్లాడుతూ పార్టీకి వేణు ఆదర్శనీయమైన సేవలందించారన్నారు. ఆయన వారసులు సేవా కార్యక్రమాలను కొనసాగిస్తూ ప్రజలకు మేలు చేకూరుస్తున్నారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో 24వ డివిజన్ కార్పొరేటరు పిళ్లా రాధాభవాని,డివిజన్ అధ్యక్షుడు పిళ్లా పాండురంగారావు తదితరులుపాల్గొన్నారు.

## అదిగో పులి... ఇదిగో పులి..!

### - అధికారులకు చెలగాటం.. ప్రజలకు ప్రాణసంకటం..!



**విజయనగరం (ప్రభాత వార్త) :** జిల్లాలో పులి సంచారం అధికారులకు చెలగాటం.. ప్రజలకు ప్రాణ సంకటంగా తయారైంది. అదిగో పులి.. ఇదిగో పులి అంటూ రోజుకి ఒక ప్రాంతంలో పులి సంచరిస్తున్నట్లుగా ప్రచారం అయితే విస్తృతంగా జరుగుతోంది. కానీ ఇంతవరకు పులి జాడని అధికారులు కనిపెట్టలేకపోయారు. పులి ప్రజల జీవితాల్లో ప్రస్తుతం ఒక భాగమైపోయింది. పులి ఉందో లేదో తెలియదు కానీ సంచరిస్తోందన్న ప్రచారంతో ప్రజలు కంటినిండ నిద్రలేక సతమతమవుతున్నారు. అధికారులు సైతం స్పష్టమైన సమాచారం ఇవ్వలేకపోతున్నారు. వారాల వ్యవధిలో ఆయా గ్రామాల పరిసరాల్లో పులి పాద ముద్రలు లభించాయని అటవీశాఖాధికారులు చెప్పడం విశేషం. పులి సంచరిస్తున్నట్లుయితే దానిని అధికారులు ఎందుకు అదుపులోకి తీసుకోలేకపోతున్నారన్నది అర్థంకాని ప్రశ్నగా మారింది. పులి జాడ ఉన్నట్లయితే దానిని వలపన్ని పట్టేందుకు ఎందుకు అధికారులు తాత్సారం చేస్తున్నారని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ఏ గ్రామ సమీపంలో పులి పాదముద్రలు లభించాయో ఆ గ్రామ ప్రజలను, పరిసర గ్రామ ప్రజలను ఇళ్లు దాటి బయటకు రావద్దని మాత్రం చాటింపు వేస్తున్నారు. ఇలా ఎంతకాలమో అధికారులు కూడా చెప్పలేకపోవడం గమనార్హం.

**ఏనుగులను వదిలేశారు!**

నిన్న మొన్నటి వరకు జిల్లాలో ఏనుగుల సంచారం కలకలం రేపింది. ఉమ్మడి జిల్లాలో ఈ పరిస్థితి ఎక్కువగా ఉండేది. ఈ సమస్య ఏళ్ల తరబడి కొనసాగింది. ఏనుగులు గుంపులు గుంపులుగా పంట పొలాలపై పడడం, గ్రామస్థులను భయభ్రాంతులకు గురి చేయడం ఆనవాయితీగా మారింది. పలు గ్రామాల ప్రజలు ఆందోళన వ్యక్తం చేశారు. దరిమిల అటవీశాఖాధికారులు రంగప్రవేశం చేశారు. ఏనుగుల గుంపులను అడవిలోకి పంపేందుకు ప్రయత్నాలు చేస్తున్నామంటూ, అదని, ఇదని చెబుతూ వచ్చారు. చివరికి ఏదీ జరగలేదు. ప్రజలే ఏనుగులకు అలవాటు పడిపోయారు. ఏనుగులు కూడా ప్రజలకు అలవాటు పడిపోయాయి. ఏనుగులు వస్తూనే ఉన్నాయి.. ప్రజలు తమ పని తాము చేసుకుంటూనే ఉన్నారు. అటవీశాఖాధికారులు చేసింది ఏమీ లేదు. బహుశ ఇదే తంతు పులి విషయంలో కూడా జరుగుతుందేమోనని ప్రజలు ఒకింత వ్యంగ్యంగానే వ్యాఖ్యానిస్తున్నారు.

**నాయనా పులివచ్చే..!**

ఈ సామెత అందరికీ తెలిసిందే. దీని అర్థం కూడా అందరికీ తెలిసిందే. జిల్లాలో పులి సంచారం తీరు ఇలాగే ఉంది. పులిని ప్రత్యక్షంగా చూసినవారు లేరు. పులి సంచరిస్తోందన్న సమాచారమే. ఇదిగో తోక అంటే అదిగో పులి అన్న తంతుగా మారింది. నిజంగా పులి సంచారం ఉన్నట్లయితే ఇంతవరకు అధికారుల దృష్టికి రాలేదా? లేదంటే అధికారుల ప్రయత్నం అంతంత మాత్రమే అనుకోవాలా? మానవ రక్తానికి అలవాటుపడిన పులిని నియంత్రించడం కష్టం. పులి సంచారంపై సమాచారం అందిన వెంటనే అటవీశాఖాధికారులు స్పందించిన తీరు ఆశ్చర్యం కలిగిస్తోంది. పులిజాడ కోసం వెతుకులాటే తప్ప పులి ఉన్నట్లయితే దాని స్వభావ రీత్యా, జిల్లాలోని భౌగోళిక స్వరూపం రీత్యా దాని కదలికలను ఎందుకు కనిపెట్టలేకపోతున్నారో అంతుపట్టడం లేదు. పులిని అదుపులోకి తీసుకుంటేనే ప్రజలకి రక్షణ ఉంటుంది. ఆయా గ్రామాల ప్రజలు కంటినిండ నిద్రపోతారు. పులి సంచారం ప్రచారంతో ప్రస్తుతం చీకటిపడితే చాలు గ్రామాలు దాటి ప్రయాణించడానికి భయపడుతున్నారు. పులి సంచారంపై నిగ్గుతేల్చాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ఆ బాధ్యత అధికారులది. తాత్సారం చేయడం తగదు. పులి సంచారంపై స్పష్టమైన ప్రకటన చేయాల్సిన అవసరం ఉంది. పులి సంచారం నిజమైతే పట్టుకోవాల్సిన గురుతర బాధ్యత అధికారులదే. కానిపక్షంలో ప్రజల దైనందిన జీవితంపై ఈ ప్రభావం ఎక్కువ ఉంటుంది. అంతేకాదు.. జంతు, మానవ ప్రాణ నష్టం సంభవిస్తుంది. ఇందుకు అధికారులే బాధ్యత వహించాల్సి ఉంటుంది. పులి సంచారంపై అత్యవసర కార్యక్రమంగా భావించి స్పందించాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

## జెండా ఎగరాలి.. జాతి గౌరవాన్ని నిలపాలి



**గరివిడి, ఆగస్టు 9 ప్రభాతవార్త :** స్వాతంత్ర్య అమృతోత్సవాల్లో భాగంగా మండలంలో వెదుళ్ళవలస గ్రామంలో మహిళాలోకం జాతీయ పతాకాన్ని చేత బూని రెపరెపలాడింది. జాతీయ పతకాన్ని చేతబట్టి ఊరంతా ర్యాలీ నిర్వహించారు. గ్రామస్తులకు 75 ఏళ్ళ స్వాతంత్ర భారతావని ఔన్నత్యాన్ని వివరించారు. బ్రిటీష్ వాళ్ల బానిస సంకెళ్ళ నుంచి భతరమాతకు లబించిన విముక్తిని వివరిస్తూ స్వయం సహయక సంఘాల మహిళలు ఉవెత్తున ఎగిసిన కెరటంలా జెండాను ఊపుతూ గ్రామస్తుల్ని ఉత్తేజపరిచారు. మహిళలు హర్‌ఘర్‌కా తరంగా కార్యక్రమాన్ని దిగ్విజయంగా నిర్వహించి పల్లె వాసులకు అవగాహన కల్పించారు. మహిళలతో ప్రత్యేక సమావేశాలను నిర్వహించి స్వాతంత్ర్య వజ్రోత్సవాల ప్రాధాన్యతను వివరించారు. ఆజాద్‌కా అమృత్ మహోత్సవ ర్యాలీలో వైకెపి ఎపిఎం లోపింటి పద్మ, గరివిడి మండల ఉపాద్యక్షులు గుడివాడ వెంకట శ్రీరాములునాయుడు సిసి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు. ప్రతి ఇంటిపై జెండా ఎగరాలి, జాతి గౌరవాన్ని నిలపాలి అంటూ గ్రామస్తుల్ని వైకెపి ప్రతినిదులు చైతన్య చికితుల్ని చేశారు.

## రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీదే అధికారం



**శృంగవరపుకోట, ఆగస్టు 9 ప్రభాతవార్త :** రానున్న ఎన్నికల్లో కేంద్రంలోనూ రాష్ట్రంలోనూ మళ్ళీ కాంగ్రెస్ పార్టీ అధికారం చేపడుతుందని పిసిసి అద్యక్షులు డాక్టర్ శైలజనాథ్ తెలిపారు. ఆజాదీకా గౌరవ్ యాత్ర కార్యక్రమంలో భాగంగా విశాఖపార్లమెంటు నియోజకవర్గ డిసిసి అద్యక్షులు, ఎస్.కోట నియోజకవర్గ కన్వీనర్ బోగి రమణ చేపడుతున్న మహపాదయాత్ర కార్యక్రమంలో భాగంగా మంగళవారం ఎస్.కోట దేవిబొమ్మ జంక్షన్ నుంచి ప్రారంభమైన ఈ కార్యక్రమంలో పిసిసి అద్యక్షులు శైలజానాథ్ ముఖ్య అతిథిగా పాల్గొని అనంతరం మాట్లాడుతూ ప్రజావ్యతిరేక నిర్ణయాలు తీసుకుంటున్న బిజెపి ప్రభుత్వానికి స్వస్తి పలికే సమయం అసన్నమైందన్నారు. బిజెపి ప్రభుత్వంలో అబివృద్ధి కుంటుపడిందని అన్ని రంగాలు నాశనమయ్యాయన్నారు. నిత్యావసర సరుకులు పెరుగుదల, పెట్రో, డీజిల్ గ్యాస్ పరిశ్రమలు ప్రైవేటీకరణ, నిరుద్యోగం, అన్ని విధాలుగా ప్రజలు నష్ట పోయారన్నారు. అందవలన దేశాభివృద్ధి, ప్రజల సంక్షేమం జరగాలంటే ఒక్క కాంగ్రెస్ పార్టీతోనే సాద్యమని రానున్న ఎన్నికల్లో కేంద్రంలోనూ, రాష్ట్రంలోను కాంగ్రెస్ పార్టీ గెలుపునకు ప్రతీ ఒక్కరూ కృషి చేయాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. ఈ పాదయాత్రర ఎస్.కోట నుంచి వేపాడ, కొత్తవలస వరకు రెండు రోజుల పాటు జరుగుతుందని బోగి రమణ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్.కోట నియోజవర్గం నుంచి పెద్ద ఎత్తున కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

